# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన


- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 250 | శుక్రవారం 22 మార్చి 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# ఎత్తులు... పై ఎత్తులు



లోక్‌సభ ఎన్నికల నగారా మోగడంతో తెలంగాణలో పొలిటికల్ హీట్ పెరిగింది. ఓట్లు, సీట్లే లక్ష్యంగా పార్టీలన్నీ అమ్ముల పొదిలోని వ్యూహాల ప్రయోగాలకు సిద్ధమవుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల బ్యాలెట్ ఫైట్‌తో స్టేట్‌లో పొలిటికల్ హీట్ పీక్స్‌కి చేరింది. పార్లమెంట్ ఎన్నికలు, నేతల పార్టీ జంపింగులతో తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అన్ని పార్టీలు పొలిటికల్ గేమ్ స్టార్ట్ చేశాయి. అత్యధిక లోక్‌సభ స్థానాల్లో ఆధిపత్యం సాధించేందుకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఎత్తుకు పైఎత్తు వేయడంలో మునిగిపోయాయి.

-3లో



## ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్.

- జైలు నుంచే సీఎం పరిపాలిస్తారన్న స్పీకర్
- కేజ్రీవాల్ నివాసంలోనే రెండు గంటల పాటు విచారించిన ఈడీ అధికారులు
- ఆ తర్వాత అరెస్ట్ చేసినట్లు ప్రకటన
- కేజ్రీవాల్ అరెస్టైనా రాజీనామా చేయరని ముందే చెప్పిన స్పీకర్

# మెదక్ నుంచి గులాబీ బాస్!?

- అభ్యర్థుల ఎంపికపై తర్జనభర్జన
- ఇప్పటికే 12 ఎంపీ అభ్యర్థుల జాబితాను ప్రకటించిన పార్టీ అధినేత కేసీఆర్
- బీఆర్ఎస్ పార్టీ మాత్రం లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని తీవ్రంగా శ్రమిస్తోన్న గులాబీ నాయకులు
- ఐదు స్థానాలపై మాత్రం పార్టీలో సస్పెన్స్
- మెదక్, సికింద్రాబాద్, నల్గొండ, భువనగిరి, హైదరాబాద్ స్థానాలు ఇంకా పెండింగ్లోనే
- గులాబీ దళపతి వ్యూహాత్మక అడుగులు
- కాంగ్రెస్ అభ్యర్థి తేలాకే ప్రకటించే యోచనలో బీఆర్ఎస్
- మరోవైపు వంటేరు ఖరారైనట్లుజోరుగా ప్రచారం



హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఆయా పార్టీ నేతలు తమ అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో బిజీబిజీగా ఉన్నాయి. మొత్తం 17 పార్లమెంటు స్థానాలకు గానూ పలువురు అభ్యర్థులను ఇప్పటికే పార్టీలు ప్రకటించేశాయి. అయితే ఇటీవల తెలంగాణలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ మాత్రం లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని తీవ్రంగా శ్రమిస్తోంది. ఇప్పటికే పార్టీ అధినేత కేసీఆర్ ఎంపీ అభ్యర్థుల జాబితాను ప్రకటించేశారు కూడా. అయితే ఐదు స్థానాలపై మాత్రం పార్టీలో సస్పెన్స్ కొనసాగుతోంది. మెదక్, సికింద్రాబాద్, నల్గొండ, భువనగిరి, హైదరాబాద్ స్థానాలు ఇంకా పెండింగ్లోనే ఉన్నాయి. ఈ ఐదు స్థానాలకు అభ్యర్థుల ప్రకటన కాస్త ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పెండింగ్ స్థానాల అభ్యర్థుల కోసం కేసీఆర్ మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. నేతలు పార్టీ వీడుతుండటం కూడా అభ్యర్థుల -మిగతా3లో



# మేం గేట్లు తెరిస్తే ఆ పార్టీల్లో ఎవరూ ఉండరు

- కాంగ్రెస్‌లోకి రమ్మని తాము ఎవరిని అడగటం లేదు
- స్వచ్ఛందంగా నేతలే తమ పార్టీలో చేరుతామని వస్తున్నారు
- కాంగ్రెస్‌లో జూనియర్‌ని.. నేనెలా సీఎం అవుతా: పొంగులేటి
- రాష్ట్రంలో సాగునీటి కొరతకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణం
- కాళేశ్వరం ప్రాజెక్టు 3 పిల్లర్లతో డ్యామేజ్ ఆగదు
- మొత్తం ప్రాజెక్టుకు ప్రమాదం పొంచి ఉంది
- కాళేశ్వరంలో నీటిని స్టోర్ చేయాలని బీఆర్ఎస్ మమ్మల్ని తప్పుదోవ పట్టిస్తోంది.

హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీలో నేను చాలా జూనియర్‌ని.. తాను ఎలా ముఖ్యమంత్రిని అవుతానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎవరికి తోచిన విధంగా వాళ్లు వార్తలు రాసుకుంటున్నారని అన్నారు. ఆయన గురువారం మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడారు. 'ముఖ్యమంత్రి అవుతానని నేను అనుకుంటే అది బుద్ధి తక్కువ అవుతుంది. తెలంగాణలో 11కు పైగా ఎంపీ సీట్లు ఈజీగా గెలుస్తాం. 3 సీట్లలో పోటాపోటీ ఉంటుంది. బీజేపీ 2 ఎంపీ సీట్లు గెలుస్తుంది. బీఆర్ఎస్ 1 లేదా రెండు ఎంపీ సీట్లు గెలిచే ఛాన్స్ ఉంది. రాష్ట్రంలో సాగునీటి కొరతకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణం. కాళేశ్వరం ప్రోజెక్టు 3 పిల్లర్లతో డ్యామేజ్ ఆగదు. మొత్తం ప్రాజెక్టుకు ప్రమాదం పొంచి ఉంది. కాళేశ్వరంలో నీటిని స్టోర్ చేయాలని బీఆర్ఎస్ మమ్మల్ని తప్పుదోవ -మిగతా3లో

# ఆ ఎన్‌కౌంటర్ బూటకం

- 24న తెలంగాణ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపు..
- మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేఖ విడుదల
- మార్చి 19 కోళ్లమర్క అడవిలో జరిగిన కాల్పులు బూటక ఎన్‌కౌంటర్
- ఇందుకు నిరసనగా మార్చి 24న తెలంగాణ బంద్‌కు పిలుపు



ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పోలీస్ ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ స్పందించింది. మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేఖ విడుదల చేసింది. మార్చి 19 కోళ్లమర్క అడవిలో జరిగిన కాల్పులను బూటక ఎన్‌కౌంటర్‌గా అభివర్ణించింది. ఇందుకు నిరసనగా మార్చి 24న తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చింది. పోలీసులు చేసిన హత్యల్లో మావోలు ప్రాణాలు కోల్పోయారని లేఖలో జత చేసింది. ఎన్ కౌంటర్లపై హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న వారిపై సెక్షన్ 302 కింద కేసు నమోదు చేయాలని కోరింది. స్వచ్ఛందంగా బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. కాగా.. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో పోలీసులు మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో నలుగురు నక్సలైట్లు మృత్యువాత -మిగతా3లో

## ఈసీకి ఎలక్టోరల్ బాండ్ల పూర్తి డేటా సమర్పించిన ఎస్‌బీఐ

- మార్చి 18న ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించి న్యూమరికల్ నంబర్లతో పూర్తి వివరాలను వెల్లడి
- కేవైసీ వివరాలు బహిర్గతం చేయటంలేదు
- ఎన్నికల బాండ్ల కొనుగోలుదారుల కేవైసీ వివరాలను సైతం భద్రతా కారణాల రీత్యా వెల్లడించటం సాధ్యం కాదు

# ఉచిత పథకాలను పూర్తిగా నిషేధించాలి



- పార్టీల ఉచిత హామీలపై.. సుప్రీం కోర్టులో సుదీర్ఘ విచారణ
- ఓటర్లను ప్రభావితం చేసేలా విచ్చలవిడిగా పార్టీలు ఉచితాలు ప్రకటిస్తున్నాయని పిల్ దాఖలు
- దేశంలో 3,061 గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ఉన్నాయి
- రాజ్యాంగాన్ని ఉల్లంఘించి, ఓటర్ల ఆదరణ పొందేందుకు ప్రవేశపెట్టే ఈ పథకాలను పూర్తిగా నిషేధించాలి
- ఉచితాల వల్ల ఓటర్లు ప్రభావితం అవుతారని, దీర్ఘ కాలంలో నష్టపోతారని, ఎన్నికల స్వేచ్ఛ దెబ్బతింటుంది
- పిటిషనర్ తరఫు న్యాయవాది హన్సారియా

# ‘కులాలపై కాదు.. చేతి గుర్తుపైనే ఓటు ముద్ర’

### కులగణనపై కాంగ్రెస్ నేత అసమ్మతి వ్యాఖ్యలు


ఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తున్న దేశవ్యాప్త కులగణన హామీపై ఆ పార్టీ సీనియర్ నేత, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సభ్యుడు ఆనంద్ శర్మ తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లేఖ రాశారు. కాంగ్రెస్? పార్టీ గుర్తింపు రాజకీయాలు చేయలేదని అన్నారు. అదేవిధంగా 1980 ఎ?న్నికల సమయంలో దివంగత ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ.. ‘కులాలపై కాదు.. చేతి గుర్తుపైనే ఓటు ముద్ర’ అని నినాదం చేశారని గుర్తుచేశారు. ఆమె కూడా కుల రాజకీయాలకు వ్యతిరేకమని పేర్కొన్నారు. దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ సైతం కులాన్ని ఎన్నికల కోణంలో చూడకూడదని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. ఇలా ఇద్దరు నేతలు రాజకీయాల్లో కులతత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని తెలిపారు.



అయితే కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ.. దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని చెప్పటం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. అదేవిధంగా కులరాజకీయాలను వ్యతిరేకించే ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ఆదర్శాలను అగౌరవపరిచినట్లు అవుతుందని ఆనంద్ శర్మ అ?న్నారు. ప్రతిపక్షాల ‘ఇండియా కూటమి’లోని కొన్ని పార్టీలు చాలా కాలం నుంచి కుల రాజకీయాలు చేస్తున్నాయని తెలిపారు. కానీ కాంగ్రెస్ పార్టీ దేశంలో సామాజిక న్యాయం ప్రాతిపాధికన దేశంలో కుల అసమానతలకు తావు ఇవ్వని పార్టీ అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కుల గుర్తింపు రాజకీయలు చేయలేదని తెలిపారు. ప్రాంతం, మతం, కులాలు జాతులతో గొప్ప వైవిధ్యాన్ని కనబరిచే భారత సమాజంలో కులతత్వ రాజకీయాలు ప్రజాస్వామ్యానికి హానికరమని ఆనంద్ శర్మ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కులాని బదులు.. అసమానతలు లేకుండా పేదలకు పథకాలను అమలు చేసి, సామాజిక న్యాయం అందించడానికి కృషి చేస్తుందని తెలిపారు. ఇక గత కొన్ని రోజులుగా ప్రతిపక్షాల ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇస్తున్న విషయం తెలిసిందే. ముంబైలో జరిగిన ‘భారత్ జోడో న్యాయ్ యాత్ర’ ముగింపు సభలో సైతం రాహుల్ కుల గణన హామీ ఇచ్చారు.

# మారుతున్న రాజకీయ ప్రచార పంథా.. సోషల్ మీడియా సాయమెంత..?

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియకు సర్వం సిద్ధమవుతోంది. అన్ని రాజకీయపార్టీలు ప్రజలను తమవైపు ఆకర్షించేందుకు పావులు కదుపుతున్నారు. అందులో భాగంగానే ప్రచారసభలతో అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రచారాలతో హోరెత్తిస్తున్నాయి. నేరుగా ఓటర్ల దగ్గరకు వెళ్లేందుకు కొన్నిసార్లు ప్రతి ప్రచారకర్తకు వీలుకాకపోవచ్చు. కానీ ప్రస్తుతం అందరూ స్మార్ట్‌ఫోన్ వాడుతున్నారు. అందులో సోషల్ మీడియా యాప్స్ వినియోగిస్తున్నారు. దాంతో పార్టీలు ప్రచార పంథాను మార్చుకుంటున్నాయి. రాజకీయ పార్టీలు వీటినే ప్రచారసాధనాలుగా ఉపయోగించుకుంటున్నాయి. ఇందులో ఇన్‌ఫ్లూయెన్సర్లదే కీలక పాత్ర. ఎన్నికల సంఘం వెల్లడించిన వివరాల ప్రకారం.. 2019 పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కోసం భాజపా రూ.325 కోట్లు ఖర్చు చేయగా, కాంగ్రెస్ రూ.356 కోట్లు ఖర్చు చేసింది. కొవిడ్-19 పరిస్థితుల తర్వాత సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల సంఖ్య పెరిగింది. వాళ్లకు ఇచ్చే ప్రత్యేక ఇంటర్వ్యూలను పార్టీ అనుకూల ప్రచారానికి మాధ్యమాలుగా ఉపయోగిస్తున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రచారం లేకుండా గెలిచే పరిస్థితి లేదని పార్టీలు గట్టిగా నమ్ముతున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా జిల్లా, నియోజకవర్గాల వారీగా బృందాలను ఏర్పాటు చేసుకుని ప్రచారంలో ముందుకు సాగుతున్నాయి. టెక్నాలజీ పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో మరిన్ని మార్పులు చోటుచేసుకోబోతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఓటర్లను నేరుగా కలవకుండా.. ఏఐ సాంకేతికతతో సంభాషించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయంటున్నారు. మరోవైపు ఎన్నికల సంఘం కూడా సోషల్ మీడియా ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించింది. నకిలీ సమాచారం వ్యాప్తి చెందకుండా జిల్లాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి వాటిపై నిఘా పెట్టింది.



# తమిళనాడు గవర్నర్ రవిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

న్యూఢిల్లీ: తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిర్దోషిగా తేలిన డీఎంకే నాయకుడిని తిరిగి మంత్రివర్గంలో చేర్చుకోవడానికి ఆర్ఎన్ రవి నిరాకరించడంపై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. గవర్నర్ రాజ్యాంగాన్ని అనుసరించకపోతే.. ప్రభుత్వం ఏం చేస్తుందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఈ మేరకు అటు కేంద్రం, ఇటు ఆర్ఎన్ రవిపై సుప్రీం మండిపడింది. కాగా జైలు శిక్ష నిలుపుదలతో ఎమ్మెల్యే పదవిని మళ్లీ దక్కించుకున్న డీఎంకే సీనియర్ నేత కే పొన్ముడిని రాష్ట్ర మంత్రివర్గంలోకి తిరిగి చేర్చుకోవడానికి గరవ్నర్ రవి నిరాకరించడంపై సీఎం స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆశ్రయించింది. గవర్నర్ చర్య రాజ్యాంగ నైతికతకు విరుద్ధమని పేర్కొంది. ఈ పిటిషన్‌పై సీజేఐ చంద్రచూడ్, జస్టిస్‌లు బీవీ పార్థివాలా, మనోజ్‌కుమార్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. డీఎంకే నేత కే పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు గవర్నర్‌కు రేపటి వరకు(శుక్రవారం) ఒక రోజు సమయం ఇచ్చింది అత్యున్నత న్యాయస్థానం. ‘రేపు గవర్నర్ మా మాట వినకుంటే..




రాజ్యాంగం ప్రకారం వ్యవహరించాల్సిందిగా ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తాం. తమిళనాడు గవర్నర్ ప్రవర్తనపై మేము తీవ్ర ఆందోళన చెందుతున్నాము. గవర్నర్ అలా చేయకుండా ఉండాల్సింది. అతను. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని అతిక్రమించాడు. మేము దీనిపై ఓ కన్నేసి ఉంచుతాం. రేపు (శుక్రవారం) నిర్ణయం తీసుకుంటాం ’ అంటూ సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా అక్రమాస్తుల కేసులో మద్రాస్ హైకోర్టు గత ఏడాది డిసెంబర్‌లో మూడేళ్లు జైలు శిక్ష విధించడంతో ఎమ్మెల్యే, మంత్రి పదవికి పొన్ముడి అనర్హుడైన విషయం తెలిసిందే. ఆయన ప్రతినిథ్యం వహించిన తిరుక్కోవిలూరు అసెంబ్లీ నియోజకవర్గం ఖాళీగా ఉన్నట్టు గెజిట్‌లో కూడా ప్రకటించారు. ఈ పరిస్థితులలో జైలు శిక్షను నిలుపుదల చేస్తూ సుప్రీంకోర్టు గత వారం తీర్పు వెలువరించింది. ఈ పరిణామాలతో పొన్ముడికి మళ్లీ ఎమ్మెల్యే పదవి దక్కింది. అదే సమయంలో ఆయనకు మరోసారి మంత్రి పదవి అప్పగిస్తూ సీఎం స్టాలిన్ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన సిఫారసును రాజ్‌భవన్‌కు పంపించారు. అయితే గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదం తెలియజేయలేదు. ప్రమాణ స్వీకారం చేయించేందుకు నిరాకరించారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బెంచ్‌లో పిటిషన్ దాఖలైంది. గవర్నర్ తీరును అందులో వివరించారు. కోర్టు ఉత్తర్వులను గవర్నర్ గౌరవించడం లేదని పేర్కొంటూ, పొన్ముడికి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించాలని గవర్నర్‌ను ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్ గురువారం విచారణకు రాగా.. గరర్నర్ ప్రవర్తనపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది.

# ఫ్యాక్ట్ చెక్ యూనిట్’ నోటిఫికేషన్‌పై సుప్రీం స్టే

ఢిల్లీ: కేంద్రం విడుదల చేసిన ‘ఫ్యాక్ట్ చెక్’ నోటిఫికేషన్‌పై సుప్రీం కోర్టు స్టే విధించింది. ఇది భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు సంబంధించిన అంశమని అభిప్రాయపడింది. ఫేక్ న్యూస్‌ను అడ్డుకునేందుకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఆధ్వర్యంలో ‘ఫ్యాక్ట్ చెక్ (నిజనిర్ధారణ)’ యూనిట్‌కు సంబంధించి కేంద్ర ఐటీ శాఖ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసిన తెలిసిందే. కాగా కేంద్ర ఐటీ శాఖ ఫ్యాక్ట్ చెక్ యూనిట్‌ను నోటిఫై చేయగా.. ఇది భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు విఘాతం కలిగించడమేనని ‘ద ఇండియన్ న్యూస్ పేపర్ సొసైటీ’ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఫ్యాక్ట్ చెక్ విభాగాన్ని నోటిఫై చేయకుండా ఆదేశాలివ్వాలంటూ ‘ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా’ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే గురువారం దీనిపై సుప్రీం కోర్టు విచారణ జరిపి.. ఫ్యాక్ట్ చెక్ యూనిట్ నోటిఫికేషన్‌పై స్టే విధిస్తున్నట్లు పేర్కొంది. ఆన్‌లైన్ కంటెంట్‌లో ఫేక్, తప్పుడు సమాచారాన్ని గుర్తించేందుకు ఫ్యాక్ట్ చెక్ యూనిట్‌ను తీసుకువస్తామని కేంద్రం గతేడాది ఏప్రిల్‌లో పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే దీనికోసం ఐటీ రూల్స్-2021కి కూడా కేంద్రం సవరణలు చేసింది. ఈ కొత్త నిబంధనలు ఏకపక్షంగా, రాజ్యంగ విరుద్ధంగా ఉన్నాయిని పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు.. స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా ముంబై హైకోర్టును ఆశ్రయించారు. ఫ్యాక్ట్ ?చెక్ యూనిట్ ఏర్పాటుపై మధ్యంత స్టే ఇవ్వడానికి ముంబై హైకోర్టు నిరాకరించింది.




ముంబై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిపిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం మార్చి 11 ముంబై హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కనపెట్టింది. అయితే బాంబే హైకోర్టు ముందుకు వచ్చిన ప్రశ్నలను పరిశీలించాల్సి అవసంరం ఉందని సుప్రీం కోర్టు తెలిపింది. ఇక.. అంతవరకు మార్చి 20 (బుధవారం) కేంద్రం జారీ చేసిన నోటిఫికేష్‌పై స్టే విధిస్తున్నామని సుప్రీంకోర్టు పేర్కొంది.

## ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్...



ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు గురువారం రాత్రి అరెస్ట్ చేశారు. సెర్చ్ వారెంట్‌తో సాయంత్రం నుంచి ఆయన నివాసంలో సోదాలు నిర్వహించిన ఈడీ ఆ తర్వాత ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసింది. రెండు గంటల పాటు ఆయనను విచారించిన అనంతరం అరెస్ట్ చేసినట్లు ప్రకటించింది. అరెస్ట్ విషయాన్ని కేజ్రీవాల్ భార్యకు చెప్పింది. కాసేపట్లో ఆయనను ఈడీ కార్యాలయానికి తరలించనున్నారు. రేపు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచనున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారు.

**కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేయరు: స్పీకర్**

కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడానికి కొన్ని నిమిషాల ముందు ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ రామ్ నివాస్ గోయల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసినా ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయరని తెలిపారు. ఎన్నికలకు ముందు ఆయన గొంతు నొక్కేందుకు కేంద్రం ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఆయనను అరెస్ట్ చేస్తే జైలు నుంచి ఢిల్లీని పరిపాలన చేస్తారని సాయంత్రమే చెప్పారు.

అంతకుముందు రామ్ నివాస్ గోయల్ మాట్లాడుతూ... ‘ముఖ్యమంత్రి నివాసం వద్ద మోహరించిన బలగాలను చూస్తే ఆయనను అరెస్ట్ చేయడానికి ఈడీ వచ్చినట్లుగా కనిపిస్తోంది. కేసు విచారణకు కోర్టు అంగీకరించినప్పటికీ ఈడీ ఎందుకు ఇలా వ్యవహరిస్తోంది. మనీష్ సిసోడియాను గత ఏడాది అరెస్ట్ చేసిన ఈడీ ఇప్పటి వరకు ఆయనపై చేసిన ఆరోపణలను నిరూపించలేకపోయింది. తమకు ఇది చిన్న ఎదురుదెబ్బ... అయినా పార్టీ మరింత బలపడుతుంది. అరెస్ట్ తర్వాత సీఎం కేజ్రీవాల్ రాజీనామా చేయవద్దని పార్టీ, ఎమ్మెల్యేలందరూ నిర్ణయించారు. జైలు నుంచే ప్రభుత్వాన్ని నడిపిస్తారు’ అన్నారు.

## ఉచిత పథకాలను పూర్తిగా నిషేధించాలి



ఢిల్లీ: ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచితలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైన విషయం విదితమే. ఈ పిటిషన్‌ని కోర్టు గురువారం మధ్యాహ్నం నుంచి విచారించడం ప్రారంభించింది. ఓటర్లను ప్రభావితం చేసేలా విచ్చలవిడిగా పార్టీలు ఉచితాలు ప్రకటిస్తున్నాయని ఆరోపిస్తూ అశ్వినీ ఉపాధ్యాయ్ పిల్ దాఖలు చేశారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ కేసు ప్రాధాన్యతను సంతరించుకుంది. అలాంటి పార్టీల గుర్తింపును, రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసేలా ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని పిల్‌లో కోరారు. దేశంలో 3,061 గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ఉన్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది హన్సారియా అన్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించి, ఓటర్ల ఆదరణ పొందేందుకు ప్రవేశపెట్టే ఈ పథకా లను పూర్తిగా నిషేధించాలని ఆయన విన్నవించారు. ఉచితాల వల్ల ఓటర్లు ప్రభావితం అవుతారని, దీర్ఘ కాలంలో నష్టపోతారని, ఎన్నికల స్వేచ్ఛ దెబ్బతింటుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఉచితాలను అందజేస్తూ ఓటర్లను ప్రభావితం చేసే రాజకీయ పార్టీల ధోరణి ప్రజాస్వామ్య విలువల మనుగడకే పెను ముప్పుగా పరిణమించడమే కాకుండా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోందని పిటిషనర్ వాదించారు. ఇది అధికారంలో కొనసాగడానికి ప్రభుత్వ డబ్బుతో ఓటర్లకు లంచాలు ఇవ్వడం లాంటిదని, ప్రజాస్వామ్య సూత్రాలు, పద్ధతులను పరిరక్షించడానికి దీనిని నివారించాలని కోరారు. పిటిషనర్ వాదనలపై సుప్రీంలో సుదీర్ఘంగా విచారణ జరుగుతోంది.

**ఏప్రిల్ 19 నుంచి లోక్‌సభ ఎన్నికలు**

ఏడు దశల్లో జరగనున్న 18వ లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19న ప్రారంభమై జూన్ 1న ముగుస్తాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో తొలి దశలో పోలింగ్ జరగనున్న 102 పార్లమెంట్ నియోజకవర్గాలకు నామినేషన్ ప్రక్రియ బుధవారం నోటిఫికేషన్ జారీతో ప్రారంభమైంది.

## ఈసీకి ఎలక్టోరల్ బాండ్ల పూర్తి డేటా సమర్పించిన ఎస్‌బీఐ




ఢిల్లీ: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఎన్నికల బాండ్లకు సంబంధించిన పూర్తి వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించింది. న్యూమరికల్ నంబర్లతో కూడిన ఎలక్టోరల్ బాండ్ల పూర్తి వివరాలను ఎస్‌బీఐ గురవారం ఈసీకి అందించింది. మార్చి 18న ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించి న్యూమరికల్ నంబర్లతో పూర్తి వివరాలను వెల్లడించాలని ఎల్‌బీఐని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే అప్పటికే రెండు సార్లు బాండ్ల వివరాలను ఈసీకి పంపిన ఎస్‌బీఐ.. న్యూమరికల్ నంబర్లతో కూడిన బాండ్ల పూర్తి వివరాలను వెల్లడించకపోవటంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. తాజాగా ఎస్‌బీఐ ఎన్నికల సంఘానికి సమర్పించిన బాండ్ల పూర్తి వివరాల్లో.. ఎలక్టోరల్ బాండ్లు కొన్నవారి పేర్లు. బాండ్ల నంబర్లు. బాండ్లను నగదుగా మార్చుకున్న పార్టీల పేర్లు. రాజకీయ పార్టీ బ్యాంక్ ఖాతా నంబర్‌లో చివరి నాలుగు అంకెలు. ఏ పార్టీ ఎన్ని బాండ్లను నగదు రూపంలో మార్చుకున్న పూర్తి వివరాలు ఉన్నాయి. ఇక..‘బ్యాంక్ అకౌంట్ల భద్రత (సైబర్ సెక్యూరిటీ) విషయంలో రాజకీయ పార్టీల పూర్తి బ్యాంక్ ఖాతా నంబర్లు, కేవైసీ వివరాలు బహిర్గతం చేయటంలేదు. ఎన్నికల బాండ్ల కొనుగోలుదారుల కేవైసీ వివరాలను సైతం భద్రతా కారణాల రీత్యా వెల్లడించటం సాధ్యం కాదు. అయితే రాజకీయ పార్టీలను గుర్తించేందుకు ఆ వివారాలు అవసరం లేదు’ అని సుప్రీం కోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో ఎస్‌బీఐ పేర్కొంది. అదేవిధంగా ఎస్‌బీఐ పూర్తి ఎలక్టోరల్ బాండ్ల వివరాలు అందించిన అనంతరం ఈసీ తన అధికారిక వెబ్‌సైట్ ఈ వివరాలను పొందుపర్చాలని సుప్రీం కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

## మాజీ ముఖ్యమంత్రికి దక్కని టికెట్.. రాజకీయాలకు గుడ్‌బై?

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నేత ‘డీవీ సదానంద గౌడ’కు బెగళూరు నార్త్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసేందుకు టికెట్ ఇవ్వడానికి నిరాకరించింది పార్టీ . దీంతో ఈయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు తనను పార్టీలో చేరాలని ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. తన స్థానంలో మరొకరికి టికెట్ ఇవ్వడం వల్ల కలత చెందినట్లు పేర్కొన్నారు. దీంతో కాంగ్రెస్ తనను సంప్రదించే యోచనలో ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే తన మద్దతు మోదీకి ఉంటుందని, మళ్ళీ ఆయన ప్రధాని కావాలని ఆశిస్తున్నట్లు సదానంద గౌడ వెల్లడించారు. సదానంద గౌడ.. 2004 నుంచి 2019 వరకు లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. ఆ తరువాత ఆగస్టు 2011 నుంచి మే 2013 వరకు కర్ణాటక ముఖ్యమంత్రిగా కూడా పనిచేశారు. ఈయన మోదీ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం తనకు పార్టీ టికెట్ ఇవ్వడానికి నిరాకరించడం పెద్ద చర్చకు దారి తీస్తోంది.

# మేం గేట్లు తెరిస్తే ఆ పార్టీల్లో ఎవరూ ఉండరు

-మొదటి పేజి తరువాయి

పట్టిస్తోంది. రాష్ట్రంలో త్రాగునీరు కొరత లేకుండా చూస్తున్నాం. నీటి కొరతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారు. మేము ఇంకా గేట్లు ఎత్తలేదు. గేట్లు ఎత్తితే బీఆర్ఎస్ ఖాళీ అవుతుంది. మా ప్రభుత్వాన్ని పడగొడతామని బీఆర్ఎస్ రెచ్చగొడుతుంది' అని మంత్రి పొంగులేటి అన్నారు.

తాము ఇంకా గేట్లు తెరవలేదని.. తెరిస్తే బీఆర్ఎస్ బీజేపీ పార్టీల్లో నేతలు ఎవరూ ఉండరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి రమ్మని తాము ఎవరిని అడగటం లేదని.. స్వచ్ఛందంగా నేతలే తమ పార్టీలో చేరుతామని వస్తున్నారని వివరించారు. గురువారం నాడు ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ డబుల్ డిజిట్ ఎంపీ సీట్లు గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొంతమంది నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి చర్యలకు పాల్పడదని.. అధికారం ఎక్కడ కోల్పోతామని కేసీఆర్ (%ఖజ=%) భయపడి ఇష్టరీతీగా ఫోన్లను ట్యాప్ చేశారని మండిపడ్డారు. తమకు అలాంటి భయం లేదని అన్నారు. బీఆర్ఎస్ మీద తాము కక్ష పూరితంగా కేసులు



పెట్టలేదన్నారు. ఆ కేసులన్నీ గులాబీ నేతలు అధికార దుర్వినియోగంతో చేసిన తప్పులేనని అన్నారు.

**ఆ విషయంపై కొన్ని మీడియా సంస్థలది దుష్ప్రచారం**

జలాశయాల్లో నీరు లేకపోవడం, పంటలు ఎండిపోయిన ఫొటోలు, వీడియోలను చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కొన్ని మీడియా సంస్థలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. తమ ప్రభుత్వం ఏర్పడింది డిసెంబర్‌లోనని.. రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి నిల్వలు ఉంచాల్సిన బాధ్యత గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. కానీ కేసీఆర్ చేయాల్సిన పనులు చేయకుండా బాధ్యత విస్మరించి తమపై రాళ్లేయడం తగదన్నారు. కాళేశ్వరం ఫలితం ఎవరికి దక్కిందో అందరికీ తెలిసిందేనని చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒకటి, రెండు ఎంపీ సీట్లు గెలిస్తే గొప్పని చెప్పారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అని... తమకు ఎంఐఎం మద్దతు తెలుపుతుందని అన్నారు. తాము చెప్పిందే చేస్తున్నామని.. గత పాలకుల అవినీతి మీద పోరాడుతున్నామన్నారు. కేసీఆర్ వల్ల డిస్టర్బ్ అయిన వ్యవస్థను దారిలో పెడుతున్నామని చెప్పారు. 5 ఎకరాలకు రైతు బంధు ఇస్తామని మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పామని.. చెప్పినట్లే రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని అన్నారు. జీతాల చెల్లింపుల్లో కొంత ఆలస్యమైన మాట వాస్తవమేనని చెప్పారు. జీతాలు త్వరగా వేసేలా ప్రభుత్వం ప్రణాళిక రచిస్తోందని అన్నారు. తాను బీజేపీతో టచ్‌లో ఉన్నానని అనడం కరెక్ట్ కాదని... కావాలని తనను ట్రోల్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణకి రావాల్సిన నిధులపై కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడేందుకు వెనుకాడబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి

-మొదటి పేజి తరువాయి

తన గెలుపు కోసం ఎంతగానో కష్టపడ్డారని చెప్పారు. ఇక్కడి నుంచి తన గెలుపు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగేలా చేసిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వందరోజులు పూర్తిగా పాలనపైనే దృష్టి పెట్టామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ. 10లక్షలకు పెంపు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసుకుంటున్నామని చెప్పారు. మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని వివరించారు. మల్కాజ్‌గిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి స్కైవేల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని చెప్పారు. ఇక్కడకు మెట్రో, ఎంఎంటీఎస్ రావాలన్నా జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించుకోవాలని కోరారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థికి ఫలితాలు ఆశించిన స్థాయిలో రాలేదని అన్నారు.

**కేంద్రంతో సఖ్యతగా మెలిగి స్కైవేలు నిర్మించుకుంటున్నాం**

మల్కాజ్‌గిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా మెలిగి స్కైవేల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. మెట్రో, ఎంఎంటీఎస్ రావాలన్నా... జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యలు తీరాలన్నా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రమంతా తుఫాను వచ్చినట్లు గెలిచినా మల్కాజ్‌గిరి లోక్ సభ స్థానంలో మాత్రం ఆశించిన ఫలితాలు రాలేదన్నారు. ఏడు అసెంబ్లీ స్థానాల్లో నాలుగింట గెలిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండేదన్నారు. అందుకే లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలన్నారు. అప్పుడే మన ప్రాంతం అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. మన ప్రాంతాన్ని



అభివృద్ధి చేసుకోవడానికి మనకు అవకాశం వచ్చిందని... పార్లమెంట్‌తో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలవాలన్నారు. పార్టీ అభ్యర్థులను హోలీ పండుగ నాడు అధిష్ఠానం ప్రకటిస్తుందని తెలిపారు

**ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి**

మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ గెలిస్తేనే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. పార్లమెంట్‌తో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలవాలని చెప్పారు. వచ్చే హోలీ పండుగలోగా అధిష్ఠానం ఎంపీ అభ్యర్థులను ప్రకటిస్తుందని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన నేతలను ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత తనదని చెప్పారు. మనకు బలమైన నాయకత్వం ఉందని.. సమన్వయంతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎంపీ ఎన్నికల కోసం ఓ కమిటీని వేసుకోవాలని చెప్పారు. వారికి పోలింగ్ బూత్‌ల వారీగా పని విభజనను అప్పగించి రోజువారిగా సమీక్షించుకోవాలని చెప్పారు. రేపు(శుక్రవారం) సాయంత్రం కంటోన్మెంట్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవాలని తెలిపారు. ఉదయం 7 గంటలకే నాయకులు బస్తీల్లో ప్రచారం చేసుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని వివరించారు. మల్కాజిగిరి క్యాంపైయిన్ మాదిరిగానే రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల కోసం ప్రచారం నిర్వహించేలా చూస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# మెదక్ నుంచి గులాబీ బాస్!?


-మొదటి పేజి తరువాయి

ఎంపిక తలనొప్పిగా మారిన పరిస్థితి. నల్గొండ నుంచి బరిలో నిలపడానికి మొదట గుత్తా అమిత్ రెడ్డి పేరును బీఆర్ఎస్ పరిశీలించింది. అయితే అమిత్ రెడ్డి పోటీకి నో చెప్పడంతో సైదిరెడ్డికి గులాబీ పెద్దలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సైదిరెడ్డి కూడా బీజేపీలోకి వెళ్లడంతో అభ్యర్థి కోసం గులాబీ బాస్ తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నల్గొండ కోసం కంచర్ల కృష్ణారెడ్డి, కడారు అంజయ్య యాదవ్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అయితే బీఆర్ఎస్ అధినేత మాత్రం కంచర్ల కృష్ణారెడ్డి వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

**గులాబీ దళపతి వ్యూహాత్మక అడుగులు**

గులాబీ దళపతి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మెదక్ ఎంపీ స్థానం నుంచి బరిలో దిగనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. అలాగే శ్రేణులను కార్యోన్ముఖులను చేసేలా రంగం సిద్ధమైనట్లు సమాచారం. మరో వైపు వంటేరు ప్రతాప్ రెడ్డికి బీఆర్ఎస్ టికెట్ ఖరారైనట్లు కూడా ప్రచారం జరుగుతోంది. మెదక్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి తేలిన తరువాతే బరిలో ఎవరుంటారన్నది తేలనుందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో జహీరాబాద్, మెదక్ లోక్‌సభ స్థానాలున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు జహీరాబాద్ స్థానానికి అభ్యర్థులను ప్రకటించాయి. కానీ మెదక్ కు వచ్చేసరికి బీజేపీ మాత్రమే అభ్యర్థిని ప్రకటించింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు మాత్రం తమ అభ్యర్థులెవరో ఇంకా ప్రకటించకపోవడంతో అందరిలో ఉత్కంఠ నెలకొంది. ఈ ఉత్కంఠకు ఎప్పుడు తెరపడనుందో వేచిచూడాల్సిందే మరి..

మెదక్ లోక్‌సభ అభ్యర్థిత్వం విషయంలో గులాబీ పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ టికెట్‌ను ప్రకటించినప్పటికీ, మెదక్ విషయంలో మాత్రం ఆచితూచి వ్యవహరిస్తోంది. ఈ టికెట్‌ను వంటేరు ప్రతాప్‌రెడ్డికి ఇవ్వాలని అధినేత కేసీఆర్ పక్షం రోజుల క్రితమే నిర్ణయం తీసుకున్నప్పటికీ ఇంకా అధికారికంగా ప్రకటించడం లేదు. కాంగ్రెస్ అభ్యర్థిత్వం తేలిన తర్వాత ఇక్కడి అభ్యర్థిని




ప్రకటించే అవకాశాలున్నాయని గులాబీ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఈ టికెట్‌పై ఉత్కంఠ అలాగే కొనసాగుతోంది. కాగా ఈ టికెట్ కోసం మరో ఇద్దరు ముఖ్యనాయకులు పోటీ పడుతున్నారు. మరికొంత మంది కూడా ఆశిస్తున్నారు. ముఖ్యంగా నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలువుల మదన్‌రెడ్డి రేసులో ఉన్నారు.

కొన్ని నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ టికెట్‌ను సునీతారెడ్డికి ఖరారు చేసిన సందర్భంగా ఆయనకు ఎంపీ టికెట్ ఇస్తామని బీఆర్ఎస్ అధినాయకత్వం హామీ కూడా ఇచ్చింది. అలాగే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన గాలి అనిల్‌కు కూడా ఎంపీ టికెట్ ఇస్తామనే హామీ ఇచ్చారు. కానీ మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆయనకు జహీరాబాద్ టికెట్ ఖరారు చేశారు. మరోవైపు తమకే కేటాయించాలని సంగారెడ్డికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బీరయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి కూడా అధినాయకత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

అధినేత కేసీఆర్ మాత్రం వంటేరు ప్రతాప్‌రెడ్డికి ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వంటేరును లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో పని చేసుకోమన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. కానీ అధికారికంగా మాత్రం ప్రకటించకపోవడంతో ఉత్కంఠ కొనసాగుతోంది. అయితే కాంగ్రెస్ అభ్య ర్థిత్వం ఒకటీ రెండు రోజుల్లో ప్రకటించే అవకాశాలున్నాయి. బీజేపీ మాత్రం వారం రోజుల క్రితమే ప్రకటించింది. ఈ టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు కేటాయించింది. ఆయన నియోజకవర్గంలో ప్రచారం చేసుకుంటున్నారు.

**అధినేతే బరిలోకి దిగుతారనే ప్రచారం?**

ఈ మెదక్ లోక్‌సభ స్థానం నుంచి స్వయంగా అధినేత కేసీఆరే బరిలోకి దిగే అవకాశాలు లేకపోలేదనే ప్రచారం కూడా షురూ అయింది. అందుకోసమే ఈ అభ్యర్థిత్వంపై అధికారిక ప్రకటన రాలేదనే టాక్ జోరందుకుంటోంది. రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలుచుకునే సీట్లలో మెదక్ సీటు ముందుంటుందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏడు ఎమ్మెల్యే స్థానాల్లో ఆరు చోట్ల బీఆర్ఎస్ విజయం సాధించింది. ఒక్క మెదక్ అసెంబ్లీ స్థానం మాత్రం కాంగ్రెస్ గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా కారు జోరందుకునే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో ఈ టికెట్ విషయంలో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో నెలకొంది.

# ఎత్తులు... పై ఎత్తులు...

**హైదరాబాద్ :** లోక్‌సభ ఎన్నికల నగారా మోగడంతో తెలంగాణలో పొలిటికల్ హీట్ పెరిగింది. ఓట్లు, సీట్లే లక్ష్యంగా పార్టీలన్నీ అమ్ముల పొదిలోని వ్యూహాల ప్రయోగాలకు సిద్ధమవుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల బ్యాలెట్ ఫైట్‌తో స్టేట్‌లో పొలిటికల్ హీట్ పీక్స్‌కి చేరింది.పార్లమెంట్ ఎన్నికలు, నేతల పార్టీ జంపింగులతో తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అన్ని పార్టీలు పొలిటికల్ గేమ్ స్టార్ట్ చేశాయి. అత్యధిక లోక్‌సభ స్థానాల్లో ఆధిపత్యం సాధించేందుకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఎత్తుకు పైఎత్తు వేయడంలో మునిగిపోయాయి.పదేళ్ళ తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఫుల్‌జోష్‌లో ఉంది. 17 ఎంపీ స్థానాల్లో 14 స్థానాలకు తగ్గకుండా గెలవాలని టార్గెట్ పెట్టుకుంది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి సైతం ఫుల్ లెంగ్త్ రాజకీయాలు షురూ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు గాలం వేస్తూ ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ట్ చేశారు. దీంతో.. ఇప్పటికే ముగ్గురు ఎంపీలు, ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ గూట్లో వాలారు. లోక్‌సభ స్థానాల్లో ముఖ్య నాయకులను పార్టీలో చేర్చుకుంటున్నారు. రేవంత్ దూకుడు పాలిటిక్స్‌తో ప్రతిపక్ష పార్టీలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారు.దేశవ్యాప్తంగా ఉన్న మోడీ క్రేజ్‌ని వాడుకునేందుకు తెలంగాణ బీజేపీ నాయకులు తమదైన స్టైల్లో ట్రై చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పాజిటివ్ రిజల్ట్ దక్కించుకొని.. లోక్‌సభ ఎన్నికల్లో 10కి తగ్గకుండా ఎంపీ సీట్లు గెలవాలని టార్గెట్ పెట్టుకుంది. రెండు పార్టీల నుంచి నేతల చేరికలను ప్రోత్సహిస్తూ తెలంగాణలో బలం పెంచుకుంటోంది. పలు పార్టీల నుంచి వచ్చిన నేతలకు కాషాయ కండువా కప్పి ఎంపీ టికెట్ ఇచ్చింది బీజేపీ. దీంతో కాంగ్రెస్‌లో డీల్ కుదరని గులాబీ నేతలు.. కాషాయ పార్టీ వైపు అడుగులు వేసేలా బీజేపీ నేతలు మంత్రాంగం చేస్తున్నారు.కాంగ్రెస్, బీజేపీల దూకుడు ఇలా ఉంటే.. అసెంబ్లీ ఎన్నికల్లో దెబ్బ తిన్న బీఆర్ఎస్ క్యాడర్‌లో కాన్ఫిడెన్స్ కాపాడేందుకు కష్టపడుతోంది. లోక్‌సభలో సత్తా చాటేందుకు శక్తిని కూడగట్టుకుంటోంది. లీడర్ల కండువా మార్పులతో ఎంపీ అభ్యర్థుల ఎంపికలో కేసీఆర్ ఆచితూచి వ్యవహరిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆర్ఎస్ ప్రవీణ్ తో కొత్త లుక్‌లో ముందుకెళ్తోంది బీఆర్ఎస్.లోక్‌సభ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలవాలనే కసితో మూడు పార్టీలు కష్టపడుతున్నాయి. వ్యూహాలు, ప్రతివ్యూహాలతో పొలిటికల్ గేమ్ స్పీడ్ పెంచాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్యే ఉండే పోటీ.. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ బలపడటంతో త్రిముఖ పోటీగా మారింది. దీంతో రాష్ట్రంలో సరికొత్త రాజకీయం తెరపైకి వచ్చింది.

## ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు పరార్!

**హైదరాబాద్:** గత ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావు వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌కు అండగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయినట్లు పోలీసులు



అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. 2018 నుంచే అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. ఇజ్రాయిల్ నుంచి అత్యాధునిక ఉపకరణాల ఖరీదులో రామ్ గోపాల్ కన్సల్టెంట్, అడ్వైజర్‌గా వ్యవహరించినట్లు తేలింది. ఆదిలాబాద్ ఘర్షణ సమయంలో అక్కడ వినియోగించినట్లు గుర్తించారు. ప్రణీత్‌రావు కేసులో మరో నలుగురికి నోటీసులు జారీ చేశారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ఈ ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నారు. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఇదిలా ఉంటే.. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చాని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. అందులో భాగంగానే నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని ప్రభాకర్ బలమైన ఆరోపణ కూడా ఒకటి ఉండడం గమనార్హం.

## ఆ ఎన్‌కౌంటర్ బూటకం..

-మొదటి పేజి తరువాయి

పడ్డారని సీనియర్ అధికారి తెలిపారు. రేపన్‌పల్లి సమీపంలోని కోళ్లమర్క కొండల్లో సోదాలు నిర్వహిస్తున్న సమయంలో నక్సలైట్లు కాల్పులు జరిపారు. ప్రతిగా పోలీసులు సైతం కాల్పులు జరపడంతో నలుగురు నక్సలైట్లు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిపై రూ.36 లక్షల నగదు బహుమతి రివార్డు ఉండటం గమనార్హం.

## కవితపై ప్రశ్నల వర్షం

-మొదటి పేజి తరువాయి

రోజు కవితను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. ఇక, నేడు కవితను.. ఆమె తల్లి కల్వకుంట్ల శోభ, కవిత కుమారుడు కలువనున్నారు. ఇక, లిక్కర్ స్కాంకు సంబంధించి నిన్న(బుధవారం) రాత్రి వరకు కవిత పీఏలు రాజేష్, రోహిత్‌లను ఈడీ అధికారులు విచారించారు. ఇప్పటి వరకు సీజ్ చేసిన ఫోన్ల లాక్ తీయించి



అందులోని సమాచారం ఆధారంగా ఈడీ అధికారులు ప్రశ్నలు అడిగారు. మరోవైపు.. లిక్కర్ కేసులో విచారణ కోసం ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను నేడు విచారణకు రావాలని ఈడీ అధికారులు పిలిచారు. ఈ క్రమంలో ఈడీ సమన్లు రాజ్యాంగ విరుద్ధమని ఇప్పటికే కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో, కేజ్రీవాల్ ఈరోజు కూడా ఈడీ విచారణకు రావాడం అనుమానమే.

## పకడ్బందీగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి...

**హైదరాబాద్ :** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి సమర్థవంతంగా అమలు చేయడానికి వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై ఈరోజు(గురువారం) సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో పనిచేసిన విధంగానే.. అదే స్ఫూర్తితో రానున్న లోక్‌సభ ఎన్నికల నిర్వహణలోనూ మరింత సమర్థవంతంగా పని చేయాలని కోరారు. రాష్ట్రంలో సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులలో ప్రత్యేకంగా చెక్ పోస్టులను ఏర్పాటు చేయడంతో పాటు.. ఆయా రాష్ట్రాల చెక్ పోస్టులతో కలసి సమన్వయంతో పటిష్ట నిఘాను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నిర్వహణ, ప్రవర్తనా నియమావళి అమలుపై అన్ని ప్రధాన శాఖల్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు.

**చెక్‌పోస్టుల ఏర్పాటు..**

రాష్ట్రంలో ఇప్పటికీ వివిధ శాఖల ద్వారా చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. వీటిలో పోలీస్‌శాఖ ద్వారా 444 చెక్ పోస్టులుండగా, 9 అంతర్రాష్ట్ర చెక్-పోస్టులున్నాయన్నారు. ఇప్పటి వరకు పోలీస్‌శాఖ ద్వారా పదికోట్ల రూపాయలను సీజ్ చేశామని.. అలాగే లైసెన్స్ లేని ఆయుధాలు, పేలుడు పదార్థాలు, జిలెటిన్ స్టిక్స్, బంగారాన్ని కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. రవాణా శాఖ ద్వారా 15 చెక్ పోస్టులు, 52 ఎన్ఫోర్స్ మెంట్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ చెక్‌పోస్టులు 24 గంటలు పనిచేస్తాయన్నారు. రవాణా శాఖ బృందాలు జరిపిన తనిఖీలలో రూ. 34 .31 లక్షలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వాణిజ్య పన్నులశాఖ ద్వారా 16 అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేయడంతో పాటు 31 స్ట్రాటెజిక్ పాయింట్లపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. వీటితో పాటు ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వివిధ వస్తువులను పంచేందుకు అవకాశమున్న 25 గోదాములను గుర్తించి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచామని వెల్లడించారు.

## సంపాదకీయం

# ఏకపక్షంగా లేని ఏపీ రాజకీయం

ఆంధ్రప్రదేశ్లో రాజకీయాలు ఈ సారి ఎవరి అంచనాలకూ అందని విధంగా ఉన్నాయి. వివిధ సంస్థల సర్వేల ఫలితాలు నమ్మే విధంగా లేవు. ఆయా పార్టీల తరఫున ఆ సర్వేలు ప్రకటిస్తున్నట్లుంది. టీడీపీ బీజేపీ, జనసేనతో జతకట్టి పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ సీపీఐ, సీపీఎంల పొత్తుతో పోటీ చేస్తోంది. వైసీపీ మాత్రం గతంలో మాదిరే ఒంటరిగానే పోటీ చేస్తోంది. ఎన్నికలంటే విమర్శలు, ప్రతి విమర్శలు, వ్యక్తిగత విమర్శలు తారాస్థాయిలో వస్తుంటాయి. ఈ మధ్య కాలంలో ఏపీలో రాజకీయ విమర్శల్లో భరించలేని బండ బూతులు కూడా వచ్చేశాయి."ఈ ఎన్నికలు ధనవంతులకు, పేదలకు మధ్య యుద్ధం.. తాము సిద్ధం" అని వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంటున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం వైసీపీని ఓడించాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు ఇచ్చారు. అయితే, ఈ సారి ఎన్నికల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి, రాజధాని అమరావతి, మూడు రాజధానుల అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని మనకు స్పష్టంగా తెలుస్తోంది. వివిధ పార్టీల ఆలోచనలు క్లుప్తంగా పరిశీలించినట్లయితే.. 'సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన పేదలతోపాటు క్రైస్తవులు, ముస్లింలు, బీసీలు,ఎస్టీలు, ఎస్సీలు, కాపులు, సీఎం సామాజిక వర్గం వారు, వాలంటీర్లు, సచివాలయాల సిబ్బంది మాకు ఓట్లు వేస్తారు. బీసీ, ఎస్టీ,ఎస్సీలలోని అన్ని కులాల వారిని గుర్తించి, ప్రభుత్వంలో వారికి సముచిత స్థానం కల్పించాం. ఉప ముఖ్యమంత్రి దగ్గర నుంచి రాజ్యసభ, శాసన మండలి సభ్యుల పోస్టులు, నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో సామాజిక న్యాయం పాటించాం. అభివృద్ధి వికేంద్రీకరణ, మూడు రాజధాలకు కట్టుబడి ఉన్నాం. లోక్ సభ, శాసనసభ సీట్ల విషయంలో కూడా బీసీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమేగాక, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలు, మహిళల విషయంలో కూడా సామాజిక న్యాయం పాటించాం. వారికి 50 శాతం సీట్లు కేటాయించాం. ఇవే మమ్మల్ని రెండోసారి విజయతీరాలకు చేరుస్తాయి. అని వైసీపీ భావిస్తోంది. "ఉద్యోగులు, పోలీసులు, ఉపాధ్యాయులు, బీసీలు, ఎస్టీలు, ఎస్సీలు, కాపులు, చంద్రబాబు సామాజిక వర్గం వారు, మధ్య, ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారు మాకు ఓట్లు వేస్తారు. అలాగే మూడు రాజధానుల పేరుతో ఏపీకి రాజధాని ఏదో చెప్పలేని పరిస్థితి, అమరావతితో పాటు రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిన అంశం, వైసీపీ పాలనలో జరిగిన అవినీతి, ఇసుక, మద్యం, మైనింగ్, గంజాయి ద్వారా వైసీపీ నేతలు కోట్ల రూపాయలు గడించారు. అన్ని వర్గాల ప్రజలకు వేధింపులు ఎక్కువైపోయాయి. పోలీసుల రాజ్యం కొనసాగుతోంది. అని టీడీపీ నమ్మకంతో ఉంది. ఈ అంశాలే మమ్మల్ని గెలిపిస్తాయని నమ్మకంగా ఉన్నట్టు తెలుస్తుంది. ఇక కాంగ్రెస్ పార్టీని ఏపీలో పెద్దగా లెక్కలోకి తీసుకోవలసిన అవసరం లేదు. పార్లమెంట్ తలుపులు మూసి, చర్చ లేకుండా, అన్యాయంగా రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ విభజించిందన్న అభిప్రాయంతో ఏపీ ప్రజలు ఉన్నారు. అలాగే, కమ్యూనిస్టుల పరిస్థితి రాష్ట్రంలో బాగా దిగజారిపోయింది. వారు ఒక్క స్థానంలో కూడా గెలిచే పరిస్థితి లేదు. రాజకీయ, సామాజిక, ట్రేడ్ యూనియన్, విద్యార్థి యూనియన్, అన్ని వర్గాలలో ఉద్యమాల తీవ్రత తగ్గడం, అత్యధిక మంది నేతల ప్రవర్తన తదితర కారణాల వల్ల సీపీఐ, సీపీఎం బాగా క్షీణించాయి. టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తుల విషయానికి వస్తే అనేక విమర్శలు తలెత్తుతున్నాయి. బీజేపీతో పొత్తు పెట్టుకోవడం టీడీపీలో, రాష్ట్ర ప్రజలలో ఎక్కువ మందికి ఇష్టం లేదు. ఈ పొత్తు వల్ల ముస్లింలు అత్యధిక మంది టీడీపీకి దూరమయ్యే అవకాశం ఉంది. ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం, విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ.. వంటి అంశాలు విషయంలో రాష్ట్ర ప్రజలు బీజేపీ అంటే మండిపడుతున్నారు. అంతే కాకుండా, వైసీపీతో బీజేపీకీ లోపాయకారి ఒప్పందం ఉందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్న సీఎం జగన్మోహన్ రెడ్డి అరెస్టు కాకపోవడానికి, కనీసం కోర్టుకు హాజరు కాకపోవడానికి కూడా బీజేపీ మద్దతే కారణంగా భావిస్తున్నారు. అంతేకాకుండా, చిలకలూరిపేట ప్రజాగళం సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సీఎం జగన్మోహన్ రెడ్డిని ఒక్క మాట కూడా అనకపోవడం కూడా ఒక కారణంగా చెబుతున్నారు. ఇక సీట్ల కేటాయింపు, అభ్యర్థుల ప్రకటన విషయంలో జనసేన కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. కాపు వర్గం నుంచి కూడా జనసేనకు అనుకున్న స్థాయిలో మెజార్టీ లభించే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. ఆ సామాజిక వర్గం నుంచి ముద్రగడ పద్మనాభం వంటి ముఖ్యనేతలు వైసీపీలో చేరారు. ఆ ప్రభావం ఎన్నికలపై పడే ప్రమాదం లేకపోలేదు. వైసీపీ ఒంటరిగా పోటీ చేస్తున్నప్పటికీ, అభ్యర్థులను మార్చడం, మళ్లీ మార్చడం, ప్రకటించడంలో జాప్యం వంటి అంశాలు ఎన్నికలలో ప్రభావం చూపే అవకాశం ఉంది. ఓట్లు వేయడానికి క్యూలలో నిలబడే ఓపిక ఉన్న పేద వర్గాలు ఎక్కువగా వైసీపీకే వేసే అవకాశం ఉంది. అయితే, ఉద్యోగ, ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారు కూడా ఓపిక చేసుకుని క్యూలో నిలబడి ఓట్లు వేస్తే టీడీపీ కూటమి లాభ పడే అవకాశం ఉంది. ఓటింగ్ శాతం పెరిగితే మాత్రం టీడీపీకే ఎక్కువ అవకాశాలు ఉంటాయి. వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే, ఈ సారి ఎన్నికలు గతంలో మాదిరి ఏకపక్షంగా ఉండే అవకాశం మాత్రం లేదు. ఎవరినీ తక్కువ అంచనా వేయడానికి వీలులేదు. ఎవరి బలాబలాలు వారికి ఉన్నాయి. ప్రజలు రెండు వర్గాలుగా విడిపోయారు. అభివృద్ధి, సంక్షేమం కంటే కులాల ప్రభావం కూడా ఎప్పటి మాదిరిగానే ఈ సారి కూడా ఉంటుంది. ఈ ఎన్నికలు చాలా పోటాపోటీగా జరుగుతాయి. మరీ అంత మితిమీరిన నమ్మకం ఎవరికీ పనికిరాదు. పొగరు తలకెక్కితే మాత్రం ప్రమాదం!

# కోయల ఇలవేల్పు జాతర

కోయల పండుగలు జాతర్లు ఎంతో విశిష్టంగాను విభిన్నంగానూ కనిపిస్తాయి. వారి సంస్కృతి సాంప్రదాయాలు జీవనశైలిని ఆచార శైలిని ప్రతిబింబిస్తాయి. గోండుల జీవన విధానానికి అతి దగ్గరగా ఉండే కోయలను ఐదు వర్గాలుగా విభజించారు. ఒకటవ గట్టు గోత్రం, రెండవ గట్టు మహారాష్ట్ర మధ్యప్రదేశ్ లో ఉన్నట్లు పూర్వీకులు చెబుతున్నారు గోదావరి పరివాహక ప్రాంతమైన తెలుగు రాష్ట్రాలు మాత్రం మూడవ గట్టు గోత్రం కాకేటి పూజారి, వడ్డగోత్రం, నాలుగవ గోత్రం సనపగాని గోత్రం, ఐదవ గోత్రం బండాని, ఆరవ గోత్రం బేరంబోయిన, ఏడవ గట్టు పారేడుగట్టు ఆయా గోత్రాల వారు ఉంటారు. ఈ గోత్రాల వారందరూ సమ్మక్క తల్లిని కొలిచే దైవంగా భావిస్తారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జనవరి చివరి వారంలో గాని ఫిబ్రవరి మొదటి వారంలో కానీ వచ్చే మాఘ శుద్ధ పౌర్ణమి రోజున ఘనంగా జాతర ఉత్సాహంగా నిర్వహిస్తారు. అనంతరం ఆదివాసిలు వివిధ ఇంటి పేర్లు గోత్రాల వాళ్ళు ఇలవేల్పులుగా కొలిచే దైవాలుగా పగిడిద్దరాజు, గాదేరాజు, మూగరాజు, పిడుగురాజు, గడ్డి కామరాజు, బంగారు వజ్జయ్య జలిదేవి, కాటూరుడు, రెక్కల రామయ్య, సమ్మక్క, సారలమ్మ, నాగులమ్మ, చిక్కు నాగులమ్మ, కొమ్మలమ్మ, ముసలమ్మ, దూళిముత్తి మొదలగు ఇంటి ఇలవేల్పుల పండుగలు జాతర్లు నిర్వహిస్తారు.



### విగ్రహారాధన లేదు కానీ...

వాస్తవానికి ప్రత్యేకించి కోయల్లో విగ్రహారాధన లేదు అయితే రాయికి మాత్రం ఓ ఆకారం అంటూ ఉండదు ఏదో ఒక రాయిని చెట్టు పుట్టను దేవుని ప్రతిమగా కొలుస్తారు. ప్రతి ఆదివాసి గూడెంలో ఇలవేల్పు దేవతలు ఉంటారు వర్షాలు సమృద్ధిగా కురవాలని కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని పశుపక్షాదులు రోగాల బారి నుండి కాపాడాలని మొక్కులు చెల్లించుకుంటారు. 5వ గొట్టు బండాని గోత్రం వాసం వారి ఇలవేల్పు కొమ్మలమ్మ దేవతను మహబూబాబాద్ జిల్లా పాకాల కొత్తగూడం మండలంలోని ఎంచగూడెం గ్రామంలో వారి ఆచార సాంప్రదాయాల నడుమ ప్రతి ఏట హోలీ పున్నమి ముందు వచ్చే బుధ,గురు,శుక్రవారాలలో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొమ్మలమ్మ జాతర నిర్వహించడం ఆనవాయితీ. పూర్వం వాసం వారి పూర్వీకుల కథనం ప్రకారం ఎంచగూడెం పక్కనున్న గుట్టలలో కొమ్మలమ్మ దేవత వెలిసినట్టుగా ఆగుట్టకు కొమ్మలమ్మ గుట్టగా నామరూపం చేసినట్లుగా అప్పటినుంచి వాసం వారి ఇలవేల్పుగా జాతర నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ కొమ్మల మ్మ జాతరను కొలుచుటకు తలపతులుగా వాసం కుటుంబీకులు, వడ్డెలు,పూజారులుగా ఆలూరి యాలం వంశస్థులు గుడి ఏర్పాటు చేసి జాతర నిర్వహించడం జరుగుతుంది.

### జాతర నిర్వహణ తీరు..

కొమ్మలమ్మ తల్లి ఇలవేల్పు వారు బండాని రాజు లేక రాయి బండాని రాజు అని అంటారు వీరు దేవుళ్లకు ఐదు బొట్లు పెట్టుకుంటారు ఇది వీరి సాంప్రదాయ కట్టుబాటు పండుగ మొదటిరోజు బుధవారం మెత్తి పానుపు శ్రీ వాసం నాగయ్య సాదిరెడ్డిపల్లి గార్ల ఇంటి నుండి తీసుకెళ్తారు సాయంత్రం ఎదురు ఏటకోడిని శ్రీ వాసం వీరస్వామి గోపాలపురం గారి చేతుల మీదుగా ఎదిరించి మొక్కుట కార్యక్రమం జరుగుతుంది అదే రోజు సాయంత్రం కొమ్మలమ్మ గుట్ట నుండి సాంప్రదాయ కర్రలతో, కుంకుమ భరణితో కొమ్మలమ్మ దేవత డోలు వాయిద్యాలు భక్తుల పూనకాల మధ్య గద్దెకు తీసుకో రావడం జరుగుతుంది ఆరోజు దైవదర్శనాలు జాగారాలు కొనసాగుతాయి. రెండవ రోజు గురువారం గర్భగుడి యందు కళ్యాణోత్సవం జరుగుతుంది భక్తులు అధిక సంఖ్యలో గిరిజనులు మొక్కులు చెల్లించుకోవడం కేశఖండనలు కానుకలు చెల్లించడం ఆనవాయితీ. మూడవరోజు శుక్రవారం తెల్లవారుజామున దేవతకు హారము సమర్పించడం జరుగుతుంది తిరిగి అదే రోజు వన ప్రవేశం చేయడం జరుగుతుంది. ఈ మూడు రోజుల జాతర దళపతులు వాసం సమ్మయ్య వాసం వీరస్వామి ఆలూరి కృష్ణ పటేల్ వడ్డేలు పూజారులు ఆలూరు బుచ్చయ్య, ఆలూరు శ్రీను, యాలం లక్ష్మయ్య, పూజార్ల చేతులమీదుగా అంగరంగ వైభవంగా వారి సంస్కృతి సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించడం ఆనవాయితీ.

# జానపద సినీ కథా నాయకుడు

తెలుగు సినీ రంగంలో నందమూరి, అక్కినేనిల హవా నడుస్తున్న రోజు ల్లో, సినిమాలు పరిమితంగా నిర్మిస్తున్న కాలంలో మరో హీరోకి అవసరం ఉందన్న ఆలోచన సినీ పరిశ్రమ చెయ్యని వేళ ఆ టాప్ హీరోల తర్వాత హీరోగా గుర్తింపు పొందిన అందాల నటుడు, జాన పద హీరో, నాటి యువతుల కలల రాకుమారుడు కాంతారావు. తాడేపల్లి లక్ష్మీ కాంతారావు అంటే వెంటనే స్ఫురణకు రాక పోవచ్చు. కానీ కత్తి కాంతారావంటే తెలుగు నాట తెలియని వారుండరు. వెండి తెరపై జానపద కథా నాయకుడిగా టి.ఎల్.కాంతారావు వేసిన ముద్ర అలాంటిది. కత్తి పట్టిన జానపద వీరుడు అంటే ఇప్పటికీ కూడా మొదటగా గుర్తుకు వచ్చేది కాంతా రావే. విఠలాచార్య, కాంతా రావుల కలయిక అపూర్వం. ప్రేక్షకులకు గుర్తుండి పోయినప్పటికీ ఆయన పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో సైతం మంచి పాత్రల ద్వారా అరుదైన అభినయాన్ని చూపించారు. నార దుడిగా, కృష్ణుడిగా, అర్జునుడిగా కూడా నటించారు. ఎన్టీఆర్ రాముడిగా నటించిన 'లవకుశ' సినిమాలో లక్ష్మణుడిగా నటించిన కాంతా రావు, రాష్ట్రపతి అవార్డును కూడా అందుకున్నారు. ఆయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 2000లో రఘుపతి వెంకయ్య అవార్డు ప్రదానం చేసి సత్కరిం చింది. ఆయన స్వీయ చరిత్ర "అనగనగా ఒక రాకుమారుడు".

తెలంగాణ లోని నల్గొండ జిల్లా కోదాడ ప్రాంతంలో గుడిబండ గ్రామములో 1923లో ఒక కరణీకపు కుటుంబంలో పుట్టి, వంశపారంపర్య పట్వారీ వృత్తిమీద కన్నా ముఖానికి రంగు వేసుకుని నటించటం మీద మక్కువ పెంచు కున్నాడు కాంతారావు. ఏడాది వయసులోనే తండ్రిని కోల్పోయారు. చదువుకునే రోజుల్లోనే నాటకాల పట్ల ఆకర్షితులయ్యారు. ఆపై వెండితెరపైకి వచ్చి నటుడిగా, నిర్మాతగా కూడా మరపురాని సినిమాలను అందించారు. తెలుగు సినిమా రంగములో అనేక సాంఘి క, జానపద, పౌరాణిక పాత్రలు ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశాడు. హెచ్.ఎం. రెడ్డి తీసిన 'నిర్దో షి' (1951), 'ప్రతిజ్ఞ' (1953) మొదలుకుని 450కి పైగా సినిమా ల్లో నటించారు. విఠలాచార్య దర్శకత్వంలో వచ్చిన జానపద చిత్రాల్లో కథానాయకుడిగా ధీరోదాత్తంగా నటించి పేరు సంపాదించారు. నిర్మాతగా 'సప్త స్వరాలు', 'గండర గండడు', 'ప్రేమ జీవులు', 'గుండెలు తీసిన మొనగాడు' సినిమాలు తీశారు. రామారావు, నాగేశ్వరరావు లకు సమకాలికులుగా కొన్ని సందర్భా లలో వారితో సమానమైన గుర్తింపు పొందారు. దాసరి నారాయణరావు మాటల్లో "తెలుగు చలనచిత్ర సీమకు రామారావు నాగేశ్వర రావులు రెండు కళ్ళైతే , వాటి మధ్య తిలకం వంటివారు కాంతారావు. ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశారు. ఈయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2000 లో రఘుపతి వెంకయ్య పురస్కారంతో సత్కరిం చింది. ఆయన మొత్తం 400 పైగా చిత్రాలలో నటించాడు. ఒక దశాబ్దంపాటు హీరోగా రెండవ హీరోగా ఎన్నెన్నో పాత్రలు పోషించారు. 'నారదుడి' పాత్రకు కాంతారావును తప్పించి మరెవరినీ ఊహించు కోలేనంతగా మెప్పిం చాడు. పౌరాణిక పాత్రలైన రాముడు, కృష్ణుడు పాత్ర ల్లోనూ ఎన్టీఆర్ తరువాత కాంతారావుగా గుర్తింపు జానపద హీరోగా కాంతారావుకు తిరుగులేదు. కాంతారావు కుమారుడు రాజా, సుడిగుండాలు సినిమాలో నటించాడు. ఆ చిత్రానికి ఉత్తమ బాల నటుడిగా నంది అవార్డు అందుకున్నాడు. యువ నటులు రావడం, జానపద చిత్రాలు తగ్గిన క్రమంలో, స్వయంగా సప్తస్వరాలు (1969) గండర గండడు (1969) ప్రేమ జీవులు (1971) గుండెలు తీసిన మొనగాడు (1974) స్వాతి చినుకులు (1989) తదితర చిత్రాలకు నిర్మాతగా వ్యవహ రించారు. సినీ ప్రొడక్షన్ లో ఏ మాత్రం అనుభవం లేని కాంతా రావు స్వయంగా సినిమాలు తీసిన సమయాన 1969 నాటికి తెలంగాణ రాష్ట్ర సాధన తొలిదశ ఉద్యమం సాగుతోంది. సినిమాలు ఆడే పరిస్థితి లేదు. 'సప్త స్వరాలు' 'గండర గండడు' వంటి సినిమాలు బాగున్నా ఆయన్ని ఆర్థికంగా ఆదుకోలేక పోయాయి. 'ప్రేమ జీవులు' సినిమా ఫ్లాప్. భారీ నష్టం. అయినా సినీ రంగంలోనే వెతుక్కో వాలని ఆ తర్వాత తీసిన మరో రెండు సినిమాలు కూడా లాభాలను చేతికి అందివ్వలేదు.



ఫైనాన్షియర్లకు వడ్డీలు కట్టటంతో సరిపోయింది. క్యారక్టర్ ఆర్టిస్ట్ గా కొత్త అవతారం ఎత్తాల్సి వచ్చింది. ఈ లోగా తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్ కు తరలింది. పెరిగిన అప్పుల వల్ల చివరికి కట్టు కున్న ఇల్లును అమ్ముకుని, అప్పులు తీర్చి, ఒక చిన్న పెట్టెతో హైదరా బాద్ చేరారు. చిరుపాత్రలు, టి.వి. సీరియళ్ళ చేశారు. నటుడిగా కాక, వ్యక్తిగతం గా చాలా ఇబ్బందులు పడ్డారు. ఏవయినా సభలకు పిలిస్తే ఇచ్చే డబ్బులు, సన్మానాలు చేసి ఇచ్చే డబ్బుల కోసం ఆశగా ఎదురుచూసే పరిస్థితి. ప్రభుత్వ పరంగా గుర్తింపు లేదు. అతికష్టం మీద ఇచ్చిన రఘుపతి వెంకయ్య అవార్డు తప్పించి మరేమీ లేదు. అన్నీ నిరాశలే. చిట్టచివరి వరకు సొంత ఇంటికల కంటూనేవున్నారు. అడపాదడపా సినీ పెద్దలు ఎవర యినా సహాయం అందించినా అది ఇంటికి సరిపోయేంత కాదు. ఇల్లు గడవటానికి సరిపోయేంత మాత్రమే. చివరికి క్యాన్సర్ బారిన పడ్డారు. అదీ ఆలస్యంగా గుర్తింపు. ఏ దురలవాట్లూ లేక, ఎవరికీ హాని చేయని మనిషి ఒక్క సంవత్సరంలో శరీరాన్ని తినేసిన క్యాన్సర్ దెబ్బకు మరణించారు. సినీరంగానికి వెలుపల స్నేహితులు ఉన్న వాడు కాదు కాంతారావు. తాను పుట్టి పెరిగిన సముద్రమే చేపను ఎత్తి అవతల వేస్తే అది ఎలా విలవిలా కొట్టుకుంటుందో, అలా సినీరంగమనే సముద్రపు ఆటు పోట్లకు బలైన రాకుమారుడు కాంతారావు. ప్రేక్షకుల మనసులో చెరగిపోని ముద్ర వేసిన కాంతా రావు, తన 85వ ఏట, 2009 మార్చి 22న క్యాన్సర్ వ్యాధి మూలంగా హైదరాబాద్లో మరణించారు.

# కళాప్రపూర్ణుడు నటరాజ రామకృష్ణ

నాట్యాన్నే జీవిత సర్వస్వంగా చేసుకొని కళకే అంకితమై, బ్రహ్మచారిగానే ఉండిపోయి, ఆరు దశాబ్దాలుగా కళామతల్లికి విశేష సేవలందించి, ప్రాచీన సాంప్రదాయ నాట్య కళా రీతులను దశదిశలా వ్యాపింప జేసిన కళాదిగ్గజం రామకృష్ణ. కాకతీయుల కాలంలో కనుమరు గయిన తెలంగాణ నృత్య విశేషం 'పేరిణి' శివతాండవ నృత్యాన్ని పునరుజ్జీవింప చేసి, అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిన నాట్యగురువు ఆయన. తెలుగు వారి ప్రాచీన నాట్యకళా రీతులకు తిరిగి జీవంపోసి... ఆరు దశాబ్దాలుగా నాట్య కళా రీతులను దేశ విదేశాలలో ప్రదర్శింప చేసిన మహా నాట్యాచార్యుడు, భరత కళాప్రపూర్ణ, పద్మశ్రీ డాక్టర్ నటరాజ రామకృష్ణ నటరాజ రామకృష్ణ ఇండోనేషియా లోని బాలి ద్వీపంలో భారత్ నుంచి వెళ్ళిన కుటుంబంలో మార్చి 21, 1923న జన్మించారు. చిన్న వయస్సులోనే తల్లి మరణించగా, ఆ తర్వాత కుటుంబం భారతదేశానికి తిరిగి వచ్చింది. చిన్నవయస్సు నుంచే రామకృష్ణ సాంప్రదాయ నృత్యాలపై మక్కువ చూపించారు. ఆయన తనలోని కళాతృష్ణ అన్వేషణలో మీనాక్షి సుందరం పిళ్ళై, వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, శ్రీమతి నాయుడుపేట రాజమ్మ, పెండెల సత్యభామ లాంటి మహామహులైన ఉద్దండ కళా గురువులను కలుసుకొని వారి నుండి ఎన్నో నాట్యరీతుల్ని నేర్చుకున్నారు. కాకతీయుల కాలం నాటి నృత్యం పేరిణి శివ తాండవంను రామకృష్ణ వెలుగులోకి తెచ్చారు. నవ జనార్ధన పారిజాతం అనే నాట్య ప్రక్రియను సృష్టించారు. ఆంధ్రనాట్యం, పేరిణి నృత్యాల పురోగతికై 'నటరాజ రామకృష్ణ ఆంధ్రనాట్యం' సంస్థను నెలకొల్పారు. హైదరాబాదు లోని తారామతి, ప్రేమావతి మందిరాలను బాగు చేయించారు. భరతనాట్యం, కూచిపూడి లాంటి భారతీయ నృత్య సంప్రదాయాలను ఆకళింపు చేసుకొని తెలుగువారి సంస్కృతికి దర్పణమైన ఆంధ్ర నాట్యాన్ని పునరుద్ధరించి ప్రపంచ వ్యాప్తంగా బహుళ ప్రచారం చేసిన కళాకారుడిగా రామకృష్ణ పేరుపొందారు. దేవదాసీల నృత్య రీతులను నటరాజ రామకృష్ణ ఆంధ్రనాట్యం పేరుతో సుస్థితం చేశారు. 15 సం.ల వయస్సులోనే నాట్యగ్రంథాలు వ్రాయడం మొదలుపెట్టి మొత్తం 41 గ్రంథాలు పూర్తిచేశారు. ప్రధానంగా 10వ శతాబ్దంలోని కాకతీయ సామ్రాజ్య కాలంలో, మగవారు నాట్యం చేసే పేరిణి శివతాండవ నృత్యాన్ని పునర్జీవింప చేసి, ఎందరికో శిక్షణ ఇచ్చి, ప్రాచీన నాట్య కళను తిరిగి వందలాది ప్రదర్శనలు ఇప్పించి నాట్య కళకు ఎనలేని సేవలు అందించిన కళాతపస్వి రామకృష్ణ. వేంకటేశ్వర కల్యాణం, కుమార సంభవం, మేఘ సందేశం వంటి నాట్య ప్రదర్శనలు ఆయనకు ఎంతో పేరు తెచ్చాయి. ఉజ్జయినిలో ప్రదర్శింప బడిన కుమార సంభవానికి స్వర్ణకలశం లభించింది. నటరాజ రామకృష్ణ వ్రాసిన 40కి పైగా పుస్తకాలలో ఆరింటికి భారత ప్రభుత్వ పురస్కారం లభించింది. వాటిలో దాక్షిణాత్యుల నాట్యకళాచరిత్ర, ఆంధ్రులు- నాట్యకళారీతులు వంటివి ప్రసిద్ధ గ్రంథాలు. దక్షిణ భారత నృత్య రీతుల, నర్తన బాల, డ్యాన్సింగ్ బెల్స్ పుస్తకాలకు కేంద్ర, రాష్ట్ర పురస్కారాలు కూడా లభించాయి. డ్యాన్సింగ్ బెల్స్ ఇంగ్లీష్ రచన స్వర్గీయ పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఆయన సమ్మతితో అంకితమివ్వటం మధురమైన స్మృతిగా రామకృష్ణ భావించేవారు.

# స్థానిక వార్తలు

## సామాజిక న్యాయసాధనే రాజ్యాంగ ప్రథమ లక్ష్యం

కృషికి గౌరవార్థంగా ఆయన 120వ పుట్టిన రోజును పురస్కరించుకొని 2016 సంవత్సరంనుండి రాజ్యాంగం ఆమోదం పొందిన నవంబరు 26 రోజును 'భారత రాజ్యాంగ దినంగా ప్రకటించగా, అప్పటి నుండి ప్రతి సంవత్సరం రోజును మనం రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. దీనినే మనం రాజ్యాంగ పరిరక్షణ దినం. ప్రజా స్వామ్య పరిరక్షణ దినంగా కూడా భావించాలి. ఆదేవిధంగా డా. బిఆర్ అంబేద్కర్ 125వ జయంతి ఉత్సవాలను ఏప్రిల్ 13, 2016 సంవత్సరం 183 ప్రపంచ దేశాలు కలిసి ఐక్యరాజ్యసమితి లో జరుపుకోవడం జరిగింది. సమాజంలోని అసమానతలను తరి మీటకొట్టడం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో ముందుకుసాగటం వంటి అంబేద్కర్ ఆశయసాధన నేటి తరానికి ఎంతో ముఖ్యమని ఐక్య రాజ్యసమితిలో అంబేద్కర్ను కొనియాడారు. 1946 నవంబరు 26న మన రాజ్యాంగ పరిషత్లో ఎంపిక చేసుకొని శాసనంగా రూపొందించుకొన్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము ఇచ్చుకున్నాం. ప్రజా భాగస్వామ్యాన్ని తెలియచేస్తూ సామాజిక న్యాయ లక్ష్యాన్ని కలిగి ఉన్నది. అందుకే భారత రాజ్యాంగ నిర్మాత అయిన డా. బి.ఆర్. అంబేద్కర్ ఈ ప్రవేశిక రాజ్యాంగానికి ప్రాణం, అత్య వంటిది అని సంబోధించారు. భారత రాజ్యాంగ ఔనత్యాన్ని చాటే విధంగా భారత రాజ్యాంగంపై ఉండే జాతీయ చిహ్నాన్ని ఉత్తరప్రదేశ్లోని సారనాధ్లో అశోక్ చక్రవర్తి స్థాపించిన అశోక్ స్తంభం నుండి స్వీకరించారు. దీనిపై ఉండే నాలుగు సింహాలు, గుర్రం, ఎద్దుకోబాటు అశోకచక్రం (సమతకు చిహ్నం) సత్య మేద అయితే అను అక్షరాలను కలిపి 1950, జనవరి 26న జాతీయ చిహ్నంగా ఏర్పాటు చేసుకొన్నాం. భారత పౌరులు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను కాపాడుటకు రాజ్యాంగంలోని మూడవ భాగంలో (అధికరణలు 12 నుండి 36 వరకు) గల ప్రాథమిక హక్కులైన సమానత్వపు హక్కు, వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యపు హక్కు, దోపిడీని నిరోధించే హక్కు, మత స్వాతంత్ర్యపు హక్కు, విద్యా, సాంస్కృతిక హక్కు రాజ్యాంగ పరిహారపు హక్కులను పొందుపరిచిన భారత రాజ్యాంగం ఈ హక్కుల పరిరక్షణ బాధ్యతను న్యాయస్థానాల కు అప్పగించింది. అందులో భాగంగానే ఈ రోజు మనం ప్రైవేట్ వ్యక్తులతోపాటు ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నుండి ప్రాథమిక హక్కులకు భయం కలిగినా కూడా మనం న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయం పొందుతున్నాం. ఈ ప్రాథమిక హక్కుల భాగాన్ని మనం అమెరికా నుండి గ్రహించాం. సంపన్నులు, పేదల మధ్య ఉన్న తారతమ్యాల ను నేడు మన దేశంలో సుమారుగా 30 శాతం జాతీయ సంపద 90 శాతం మంది ప్రజలచేతుల్లో ఉండగా, 70 శాతం జాతీయ సంపద మొత్తం కేవలం ఒక శాతం మంది చేతుల్లో ఉన్నది. దీనివలన రాజ్యాంగ లక్ష్యానికి భిన్నంగా ఆర్థిక అసమానతలు పెరుగుతాయి. ప్రజలందరికీ ఉపాధి అవకాశాలు కల్పించి, ప్రజలు స్వయం సమృద్ధిని సాధించు కొని జీవన ప్రమాణస్థాయిని మెరుగుపరుచుకొనే పరిస్థితులు కల్పించడంలో రాజ్యాంగ లక్ష్యాన్ని సాధించవల సిన బాధ్యత గల మన ప్రభుత్వాలు విజయవంతం కాలేకపో తున్నాయి. హక్కులు, అవకాశాలు, ప్రభుత్వ పథకాలు లాంటివి ప్రజల అనుభవంలోనికి వచ్చినప్పుడు ప్రభుత్వంతో పాటుగా బందరూ చిత్తశుద్ధితో కృషి చేసినప్పుడే రాజ్యాంగం కాకించి న సామాజిక న్యాయం ప్రజలకు దక్కుతుంది. ఒక దేశంలోని ప్రజలు, పాలకులు, పాలనా యంత్రాంగం పాటించే అత్యుత్తను నియమావళి కలిగిన మూలచట్టాన్నే రాజ్యాంగం అంటారు. భారత రాజ్యాంగ నిర్మాణానికి 1946 సంవత్సరంలో ఏర్పడిన 'భారత రాజ్యాంగ పరిషత్ ఏడుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ రచనా సంఘాన్ని ఏర్పాటు చేసింది. ప్రపంచ రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారత సామాజిక పరిస్థితు లను లోతుగా అర్థం చేసుకొన్న భారత రాజ్యాంగ రచనా సంఘం చైర్మన్ డా.బి.ఆర్. అంబేద్కర్ 395 ప్రకరణలు, 22 భాగాలు, 8 షెడ్యూళ్లు కలిగిన రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు సుదీర్ఘకాలం రచించిన, ప్రపంచంలోనే అతిపెద్దదైన ప్రజా స్వామిక, లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్కు అందించగా నవంబరు 26, 1940 రోజున రాజ్యాంగ పరిషత్ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. భారత ప్రభుత్వ రాజ్యాంగ నిర్మాత అయితే డా. బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ రచనకు చేసిన తగ్గించే రాజ్యాంగ లక్ష్యసాధనకు, ప్రజాసంక్షేమ సుస్థిర అభివృద్ధికి అనేక పథకాల ద్వారా ప్రజాసంక్షేమం ప్రభుత్వ బాధ్యతగా ఉండాలనే ఉద్దేశంతో భారత రాజ్యాంగంలోని 4వ భాగంలో ఆదేశిక సూత్రా లను ప్రభుత్వ బాధ్యతలుగా పొందుపరిచారు. ఈ ఆదేశిక సూత్రాల భావనను మనం ఐర్లాండు రాజ్యాంగం నుండి గ్రహించాం. దీని ప్రకారంగా ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించి, ప్రజాశక్తి సామర్థ్యాలను ఉపయోగించుకొని ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచి సామాజిక న్యాయాన్ని అందించే బాధ్యత ప్రభుత్వాలదే. రాజ్యాంగం ఎంతమంచిదైనా దాన్ని అమలు చేసేవారు మంచివారు కానట్లయితే అది చెడ్డ ఫలితాలను ఇస్తుంది. అన్న ఆనాటి అంబేద్కర్ మాటలు నేడు మనం గుర్తుచేసుకొని రాజ్యాంగ అమలుకు కృషి చేయాలి. భారత ప్రజలమైన మేము ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం అని రాజ్యాంగ ప్రవేశికలో చెప్పిన ఉద్దేశం ఏమనగా ప్రజలచేత,



ప్రజాసేవ కొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వాలు, ప్రజల సేవకొరకు నియమింపబడిన ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి అని తెలియచేయ డమే అవుతుంది. ప్రభుత్వ నిర్మాణానికి, రాజ్యాధికారానికి, ప్రజాసేవకులైన ప్రభుత్వ అధికారులు నియామకాలకు మూలం, కేంద్రం, ఆధారం ప్రజలే అయినప్పుడు ఆ ప్రజలకు వాబుదారులే ప్రభుత్వం నుండి జీతం పుచ్చుకుంటున్న వారందరూ ఏ హెూదాలో ఉన్నప్పటికీ ప్రజా సేవకులే చేసే పనికి వారంత ప్రజలకు జవాబుదారీగా ఉండాలి అని సమాచార మాజీ కమిషనర్ వెల్లడించారు. భారత సమాజంలో ప్రజలందరికీ చెందవలసిన జాతీయ సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృ తమై, నిజమైన అభివృద్ధికి ఆటంకంగా మారింది. నేడు మన దేశంలో సుమారుగా 30. శాతం జాతీయసంపద 90 శాతం మంది ప్రజలచేతుల్లో ఉండగా, 70 శాతం జాతీయ సంపద మొత్తం కేవలం ఒక శాతం మంది చేతుల్లో ఉన్నది. దీనివలన రాజ్యాంగ లక్ష్యానికి భిన్నంగా ఆర్థిక అసమానతలు పెరుగుతాయి. ప్రజలందరికీ ఉపాధి అవకాశాలు కల్పించి. ప్రజలు స్వయం సమృద్ధిని సాధించుకొని జీవన ప్రమాణస్థాయిని మెరుగుపరుచు కొనే పరిస్థితులు కల్పించడంలో రాజ్యాంగ లక్ష్యాన్ని సాధించ వలసిన బాధ్యతగల మన ప్రభుత్వాలు విజయవంతం కాలేకపోతు న్నాయి, హక్కులు, అవకాశాలు, ప్రభుత్వ పథకాలు లాంటివి ప్రజల అనుభవంలోనికి వచ్చినప్పుడు ప్రభుత్వంతోపాటుగా అందరూ చిత్తశుద్ధితో కృషి చేసినప్పుడే రాజ్యాంగం ఆశించిన సామాజిక న్యాయం ప్రజలకు దమ్ముతుంది.

ఈర్ల గణేష్


– సీనియర్ పాత్రికేయుడు, ముధోల్ నియోజకవర్గం

## సత్యానంద సరస్వతి స్వామీజీ పుట్టినరోజు వేడుకలు



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలంలోని కనకాపూర్ నది ఒడ్డున వెలసిన బ్రహ్మేశ్వరం ఆలయంలో సత్యానంద సరస్వతి స్వామీజీ 98 జన్మదిన వేడుకలు ఈనెల 24వ తేదీన ఉదయం నుండి ప్రారంభం అవుతాయి. కావున భక్తులు విచ్చేసి స్వామి వారి పుట్టినరోజుని ఘనంగా నిర్వహిస్తామని శ్రీశ్రీశ్రీ బాలయోగి స్వామి తెలిపారు. స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఒక ప్రకటనలలో తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై



**వాస్తవ నేస్తం,ముధోల్:** నియోజకవర్గ బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి గురువారం బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన హస్తం గూటికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సితక్క లు ఆయనకు పార్టీ ఖండువా వేసి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కలతో ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పలు చర్చలు జరిపిన అనంతరం కాంగ్రెస్ లో చేరారు.

## రెగ్యులర్ వార్డెన్ నియమించాలి

**ఎస్సీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి**



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ వసతిగృహాన్ని టీజీవీపీ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ కొట్టూరి ప్రవీణ్ కుమార్ గురువారం తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 90 మంది విద్యార్థులు ఉన్న వసతి గృహంలో రెగ్యులర్ వార్డెన్ లేరని, రెండు మూత్రశాలే ఉన్నాయని, పలు సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## ఆపదలో అండగా నిలుస్తున్న మోహన్ రావు పటేల్ ప్రజా ట్రస్ట్



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలంలోని వటోలి గ్రామానికి చెందిన పెద్ద భూమన్న, నడిపి సాయన్న, వారి చిన్న సోదరుడి ఇండ్లు షాట్ సర్క్యూట్ తో ఇళ్లు దగ్ధం అయ్యాయి విషయం తెలుసుకున్న మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ చైర్మెన్ మోహన్ రావ్ పటేల్ కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించారు. తక్షణ సాయం నిత్యావసర సరుకులు కొంత నగదు అందించారు. పెద్ద భూమన్న ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో వారికితాత్కాలింగా ఉండడానికిఆపదలో ఆపద్బాంధవుడిగా బాధిత కుటుంబీకులకు అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ చైర్మెన్ భోస్లే మోహన్ రావు పటేల్ ఆధ్వర్యంలో రేకుల షెడ్డు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చి వారం రోజుల్లోనే మోహన్ రావ్ పటేల్ ప్రజాట్రస్ట్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం తాత్కాలికంగా ఉండడానికి మూడు ఇల్లులు నిర్మించి ఇచ్చారు. గురువారం వారి కుటుంబ సభ్యులతో కలిసి మూడు ఇల్లు ప్రారంభించడం జరిగింది దీంతో కుటుంబ సభ్యులు మోహన్ రావ్ పటేల్ కుటుంబ సభ్యులు గ్రామస్తులుకి కృతజ్ఞతలు తెలిపారు

## జర్నలిస్ట్ డిమాండ్స్ డే ను విజయవంతం చేయండి

**టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్**

**వాస్తవ నేస్తం,ఆసిఫాబాద్:** జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తూ, మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, షహీద్ భగత్ సింగ్ వర్ధంతి రోజైన మార్చ్ 23న దేశ వ్యాప్తంగా ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(ఐజేయు) ఇచ్చినపిలుపు మేరకు జర్నలిస్ట్స్ డిమాండ్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం టియుడ బ్ల్యూజే జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీడియా కమిషన్ రాజ్యాంగ పరచాలని , మీడియా సంస్థలు, జర్నలిస్టుల భద్రత, రక్షణ, మీడియా స్వేచ్ఛ కోసం ప్రభుత్వం వెంటనే ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులు కోసం వేజ్ బోర్డును ఏర్పాటు తోపాటు ప్రధానమైన సమస్యలు పరిష్కరించాలని



జర్నలిస్టు డిమాండ్స్ డే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు జర్నలిస్టుల డిమాండ్స్ డే ను మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టియుడబ్ల్యూజే జిల్లా నాయకులు హరికృష్ణ రాధాకృష్ణ చారి, ఈర్ల సతీష్ కుమార్, రతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సబ్సిడి పడిందా

**వరంగల్ :** గతంలో కట్టెల పొయ్యి మీద లేదా కిరోసిన్ స్టవ్ ల మీద వంట చేసేవారు. కానీ ప్రస్తుతం ప్రతి ఇంటికి గ్యాస్ సిలండర్లు ఉన్నాయి. దీని వల్ల మిగిలిన రెండు మాయం అయ్యాయనే చెప్పాలి. అయితే గ్యాస్ సిలండర్ల వినియోగం ఎక్కువ అవడం వల్ల సిలిండర్ రేటు పెరిగిన కూడా వాటినే కొనుగోలు చేస్తున్నారు కానీ.. ఇతర ఆప్షన్ లను ఎంచుకోవడం లేదు. ఇన్ని రోజుల సెంట్రల్ గవర్నమెంట్ సిలిండర్ మీద సబ్సిడీ ఇస్తే.. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా సబ్సిడీ ఇస్తుంది. మరి మీకు ఈ సబ్సిడీ పడుతుందా లేదా చెక్ చేసుకోవాలి అనుకుంటున్నారా?ఎల్పీజీ సబ్సిడీకి అర్హత పొందాలంటే.. ఎల్ పీజీ సర్వీస్ ప్రొవైడర్ కు ఆధార్ కార్డు నంబర్ లిక్ చేసి ఉండాలి. ఖాతా నంబర్ ఆధార్ కార్డ్ కు కనెక్ట్ చేసి ఉంచాలి. ఇవి చేస్తేనే సబ్సిడీ వర్తిస్తుంది. అయితే తెల్లరేషన్ కార్డు ఉండి ఎల్పీజీ గ్యాస్ వాడుతున్న వినియోగదారులకు మాత్రమే రూ. 500 కు గ్యాస్ వస్తుందని తెలిపింది ప్రభుత్వం. అయితే నేరుగా సిలండర్ ను రూ. 500కే ఇవ్వకుండా డెలివరీ సమయంలో మొత్తం నగదును తీసుకొని అర్హులైన వారికి 500 కంటే ఎక్కువ చెల్లిస్తే మిగిలిన మొత్తాన్ని సబ్సిడీ రూపంలో అకౌంట్ లో జమ చేస్తున్నారు.సబ్సిడీకి సంబంధించిన మెసేజ్ లు కొందరి ఫోన్ లకు వస్తుంటే.. మరికొందరికి మాత్రం రావడం లేదు. ఎలాంటి టెన్షన్ లేకుండా ఈజీగా మీకు మనీ వచ్చిందా లేదా చెక్ చేసుకోవచ్చు.మీరు సబ్సిడీ పొందుతున్నారా? లేదా? ఆ లిస్ట్ లో మీ పేరు ఉందా లేదా? అనే వివరాలు తెలుసుకోవాలి అంటే.. లిలిలి.ఎశ్రీజూణ.తిని కు లాగిన్ అవ్వాలి. లాగిన్ అనే ఆప్షన్ దగ్గర ఐడీ, పాస్ వర్డ్ ఇవ్వాలి. అక్కడ గ్యాస్ చిత్రాలు కనిపిస్తాయి అందులో కంపెనీ పేరును ఎంచుకోవాలి.తర్వాత వ్యూ సిలిండర్ బుకింగ్ హిస్టరీ పై క్లిక్ చేసి.. సిలండర్ కు సబ్సిడీ వచ్చిందా లేదా కనుక్కోవాలి. లింక్ కు వెళ్లి కూడా సబ్సిడీ చెక్ చేసుకోవచ్చు. ఎల్ పీజీని క్లిక్ చేసి.. సబ్సిడీ ఆప్షన్ పై క్లిక్ చేసి రిజిస్టర్ మొబైల్ నంబర్ లేదా గ్యాస్ కనెక్షన్ ఐడీ వివరాలను ఎంట్రీ చేయాలి. అప్పుడు మీకు వివరాలు కనిపిస్తాయి. అంతేకాదు చివరి ఐదు సిలండర్ల బుకింగ్ సమాచారం కూడా మీరు తెలుసుకోవచ్చు.

## కాంగ్రెస్‌ను టార్గెట్ చేసిన ఆర్ఎస్

**హైదరాబాద్ :** బీఎస్పీ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై పదే పదే అప్పులు అప్పులు అని ఆరోపణలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఈ 4 నెలల పాలనలో ఎన్ని అప్పులు చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ?6.71 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని కాంగ్రెస్ నేతలు విమర్శలు చేసిందన్నారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. కానీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు నెలల్లోనే ?16,400 కోట్ల అప్పు చేసినట్లుగా వార్తలొస్తున్నాయని చెప్పారు. అనధికారికంగా కార్పొరేషన్ల పేరు మీద చేసే అప్పులు దీనికి రెండింతలు ఉంటాయని మాజీ ఐపీఎస్ ఆర్ఎస్పీ అభిప్రాయపడ్డారు. ఆ అప్పులను కాంగ్రెస్ నేతలు రాష్ట్ర బడ్జెట్లలో చూపించరని తెలిపారు.

## డాక్టర్ కోట రాంబాబుకి నామినేట్ పోస్ట్ ఇవ్వాలి

**అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చిట్టిపోగు అంబేద్కర్ నాగరాజు**




**వాస్తవ నేస్తం,చింతకాని:** తెలంగాణ రాష్ట్రంలోనే మాదిగలకు అన్యాయం జరుగుతుందని, ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గంలోని ఒక నామినేట్ పోస్ట్ మాదిగ కు ఇవ్వక పోవడం చాలా బాధాకర మని, మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దయచేసి మాదిగలను గుర్తించి మాదిగలకు నామినేట్ పోస్టు ఇవ్వాలని అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చిట్టిపోగు అంబేద్కర్ నాగరాజు అన్నారు.

## గంగపుత్ర సంఘం అధ్యక్షుల ఎంపిక



**వాస్తవ నేస్తం,భీంపూర్:** మండలంలోని పిప్పల్ కోటి గ్రామ గంగపుత్ర సంఘం ఎన్నిక గురువారం జరిగాయి. అధ్యక్షులుగా రింగాని వసంతరావు, ఉపాధ్యక్షులుగా సద్ గార్ విలాస్, ప్రధానకార్యదర్శిగా ఇప్పనందు ఎన్నికయ్యారు. కాగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ జాదవ్ యువసేన అధ్యక్షులు షేక్ ఆఫ్రోజ్, రమేష్, పెంటన్న, గణపతి నారాయణ, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**వాస్తవ నేస్తం,కోటగిరి:** పోతంగల్ మండలం హెగ్డోలి గ్రామానికి చెందిన శాంతాబాయి(70) అనే వృద్ధురాలు మృతి చెందడంతో హెగ్డోలి గ్రామ ఎంపీటీసీ భర్త రాంబాబు అంత్యక్రియల నిమిత్తం 5000 రూపాయలను మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు.

# గుండెపోటు వచ్చే ముందు

నేటి కాలంలో మనలో చాలా మంది కూడా గుండె సంబంధిత సమస్యలతో ఎంతగానో బాధపడుతున్నారు. చాలా చిన్న వయస్సులోనే గుండె పోటు సమస్యతో మరణిస్తున్నారు. జిమ్ చేస్తూ, డాన్స్ చేస్తూ చాలా మంది ఆరోగ్యవంతులు కూడా చాలా చిన్న వయస్సులోనే మరణిస్తున్నారు. అయితే గుండె సమస్యలు రావడానికి ముందు ఖచ్చితంగా కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. అవేంటో తెలుసుకొని ముందు జాగ్రత్తలు తీసుకుంటే ఈజీగా గుండె సమస్యలు తగ్గించుకోవచ్చు. గుండె సమస్యలతో బాధపడే వారు బరువు ఎక్కువగా పెరుగుతారు. ఆకస్మికంగా బరువు పెరగడాన్ని గమనించినట్లయితే నిర్లక్ష్యం చెయ్యవద్దు. ఇక ఈ సమస్యతో బాధపడే వారిలో ఆకలి వేయడం తగ్గుతుంది. వికారంగా ఉంటుంది. అలాగే గుండె వైఫల్యం చెందుతున్నప్పుడు దగ్గు ఎక్కువగా వస్తుంది. దగ్గుతో పాటు తెల్లటి లేదా గులాబి రంగులో ఉండే శ్లేష్మం కూడా వస్తుంది. ఇది కూడా గుండె వైఫల్యానికి సంకేతంగా భావించాలి. అదేవిధంగా సిహెచ్ఎఫ్ తో బాధపడే వారిలో పొట్టలో నీరు చేరి పొట్ట ఉబ్బినట్టుగా ఉంటుంది. ఈ సమస్యను కూడా మనం గుండె వైఫల్యానికి హెచ్చరికగా భావించాలి. సమస్యతో బాధపడే వారిలో శ్వాస తీసుకోవడంలో చాలా ఇబ్బందిగా ఉంటుంది. మెట్లు ఎక్కేటప్పుడు, వేగంగా నడిచేటప్పుడు, శారీరక శ్రమ చేసేటప్పుడు ఊపిరి తీసుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. శ్వాస తీసుకోవడానికి శ్రమించాల్సి ఉంటుంది. అలాగే చిన్న చిన్న పనులకే శరీరం అలిసిపోయినట్టుగా అవుతుంది. విపరీతమైన అలసట, నీరసం వంటి లక్షణాలను మనం గమనించినట్టయితే ఇది గుండె వైఫల్యానికి గుర్తుగా భావించాలి. సిహెచ్ఎఫ్ తో బాధపడే వారిలో పాదాలు, కాళ్ళు, చీలమండలంలో నీరు చేరి అవి ఉబ్బిపోతాయి. అలాగే పొత్తి కడుపు కూడా నీరు చేరి లావుగా తయారవుతుంది. అదేవిధంగా గుండెలయ దెబ్బతింటుంది. గుండె దడగా ఉంటుంది. గుండె క్రమరహితంగా కొట్టుకుంటుంది. కొన్నిసార్లు గుండె కొట్టుకునే శబ్దం కూడా మనకు వినిపిస్తుంది. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యున్ని సంప్రదించడం చాలా అవసరం. ఇక మనం రోజూ చేసే వ్యాయామాలు కూడా సరిగ్గా చేయలేకపోతాము. వ్యాయామం చేయడం కష్టతరంగా మారుతుంది. అలాగే శ్వాస తీసుకునేటప్పుడు గురక లేదా ఎక్కువగా శబ్దాలు వస్తూ ఉంటాయి. ఈ లక్షణం కనిపించిన వెంటనే గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాలి.



# షుగర్ పేషెంట్లు పీస్తాని తినవచ్చా..?

డ్రైఫ్రూట్ శరీరానికి చాలా మేలు చేస్తాయి.. వీటిని తినడం వల్ల ఇతర పోషకాలు కూడా లభిస్తాయి.. వీటివల్ల మనం ఎలాంటి అనారోగ్య సమస్యలు ఏర్పడకుండా చేస్తాయి.. ఈ ముఖ్యంగా డ్రైఫ్రూట్లో ఒకటైన పిస్తా కూడా మంచి ఉపయోగాలను అందిస్తాయి. ఇందులో ఉండేటువంటి ప్రోటీన్లు ఫైబర్ కొవ్వు పదార్థాలు మన శరీరానికి చాలా అవసరం. కొంతమంది పిస్తా పప్పు తినడం వల్ల షుగర్ పెరుగుతుందని అపోహ కూడా ఉంటుంది. మరి పిస్తా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు ఒకసారి మనం చూద్దాం.. పిస్తా తినడం వల్ల సాధారణంగా ఆకలి వేయదు ఎక్కువసేపు కడుపు నిండేలా చేస్తాయట. పిస్తా లో ఉండేటువంటి ఆరోగ్యము కరమైన ప్రోటీన్లు కొవ్వు పదార్థాలు ఫైబర్ వంటివి పుష్కలంగానే లభిస్తాయి. రక్తంలో ఉండేటువంటి షుగర్ లెవెల్స్ కూడా పెరగనివ్వకుండా నిరోధించడంలో ఇది చాలా ముఖ్యమైన పాత్రను కూడా పోషిస్తాయి.. పిస్తాలో కార్బోహైడ్రేట్లు కూడా చాలా తక్కువగా ఉండటం వల్ల రక్తంలో ఉండేటువంటి చక్కెర స్థాయిల పైన ఎలాంటి ప్రభావాన్ని కూడా చూపించవట. షుగర్ ఉన్నవారు రోజుకి 50 గ్రాముల వరకు పిస్తాను తినడం వల్ల మంచి ఉపయోగాలు ఉంటాయి. ఈ సమయంలో మధుమేహ వ్యాధి గ్రహస్తులు ఉప్పు కలిగిన పిస్తాను తినడం చాలా మంచిదట. అయితే పిస్తాను పరిమితికి మించి తినడమే మంచిదని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు.. ఇటీవల ఒక అధ్యయనంలో కొంతమంది వ్యక్తులను 12 వారాలపాటు 30 గ్రాముల ఇస్తాను తినడం వల్ల వారిలో చక్కెర స్థాయి 9 శాతం వరకు తగ్గిందట..



# స్వీట్ కార్న్ వల్ల కలిగే ప్రయోజనాలు..

మొక్కజొన్న వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు అన్న విషయం మనందరికీ తెలిసిందే. చిన్నపిల్లల నుంచి పెద్దవారు వరకు ప్రతి ఒక్కరు ఈ మొక్కజొన్నల ఇష్టపడి తింటూ ఉంటారు. అయితే ఇదివరకటి రోజుల్లో మనకు మొక్కజొన్న కేవలం కొన్ని సీజన్ లలో మాత్రమే లభించేది. కానీ ప్రస్తుతం అన్ని సీజన్ లలో ఇవి మనకు లభిస్తున్నాయి. కాగా ఇందులో మాములు మొక్కజొన్నతో పాటు స్వీట్ కార్న్ కూడా లభిస్తూ ఉంటుంది. దీన్ని వంటల్లో కూడా ఉపయోగిస్తారు. వీటిని గింజలు వలిచి వేయించుకొని స్నాక్స్ రూపంలో కొందరు తీసుకుంటూ ఉంటారు. దీన్ని తరుచుగా మన ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎన్ని లాభాలు ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. స్వీట్ కార్న్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అంతేకాదు కొలెస్ట్రాల్ లెవల్స్ ను కూడా తగ్గిస్తాయి. ఇందులో క్యాలరీలు, ఫ్యాట్ చాలా తక్కువగా ఉంటాయి. దీనివల్ల తిన్నవెంటనే మనకు కడుపు నిండిన భావన కలుగుతుంది. బరువు తగ్గడానికి తోడ్పడుతుంది. స్వీట్ కార్న్ లో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. లుటీన్, జియాజాంతిన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. స్వీట్ కార్న్ ను తినడంవల్ల కళ్లకు మంచి ఆరోగ్యం. వయసు మీదపడటం వల్ల వచ్చే శుక్లాలు రాకుండా ఉంటాయి. కంటిచూపు కూడా మెరుగవుతుంది. సంక్లిష్టమైన కార్బొహైడ్రేట్లు ఉంటాయి. ఇవి మన శరీరానికి శక్తిని అందిస్తాయి. అలాగే ముఖంపై ముడతలు రావు. ఎప్పుడూ యవ్వనంగా కనిపిస్తుంటారు. అనేక లాభాలను కలిగిస్తున్న స్వీట్ కార్న్ ను తినడం ఇప్పటినుంచే అలవాటు చేసుకోవాలి. ఇందులో ఉండే బీటా కెరోటిన్ శరీరానికి అవసరమయ్యే విటమిన్ ఏ ను అందిస్తుంది. వ్యాధినిరోధకత పెరుగుతుంది. మధుమేహం ఉన్నవారు వివిధ రకాల ధాన్యాలతో పాటు మొక్కజొన్నను కూడా పరిమితంగానే తీసుకోవాలి. 100 గ్రాముల స్వీట్ కార్న్ లో 342 కేలరీలుంటాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచడానికి ఇది సహాయపడుతుంది.



## ఆవు పాలతో ఇన్సులిన్.. అధ్యయనాల్లో కొత్త విషయాలు

హిందూ మతంలో ఆవును లక్ష్మీ దేవిగా భావించి పూజలు చేస్తుంటారు. ఎంతో పవిత్రమైన ఆవు పాల నుంచి వచ్చే ఉత్పత్తులకు కూడా మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుంది. అలాగే ఆవు పేడ, ఆవు మూత్రం, పాలు ఎంతో పవిత్రమైనదని నమ్ముతారు. ఇంతటి పవిత్రమైన ఆవుపాల పై చేసిన పరిశోధనల్లో వెలువడిన కొన్ని విషయాలు ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆవుపాలు ప్రపంచంలో ఏర్పడిన ఇన్సులిన్ కొరతను పరిష్కరిస్తుందని ఈ అధ్యయనంలో వెల్లడించారు. స్వచ్ఛమైన ఆవుపాలలో ఇన్సులిన్ తయారీకి అవసరమైన ప్రొటీన్‌లు ఉత్పత్తి చేయగల శక్తి ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 1921 వ సంవత్సరంలో మొట్టమొదటి సారిగా ఇన్సులిన్ ను కనుగొన్నారు. ఈ ఇన్సులిన్ మధుమేహ వ్యాధిగ్రస్తులకు ముఖ్యమైన ఔషధం. అప్పటి కాలంలో పంది, ఇతర జంతువుల ప్యాంక్రియాస్ నుంచి తీసకున్న ఇన్సులిన్‌తో చికిత్స అందించేవారు. కాగా 1978వ సంవత్సరంలో మొదటిసారిగా %జు% కోలి బ్యాక్టీరియా నుంచి ప్రొటీన్లను తీసుకుని ఇన్సులిన్ ను ఉత్పత్తి చేశారు. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడే ఇన్సులిన్ సప్లిమెంటేషన్ కోసం ఆవులను అధ్యయనం చేయడం ఇది మొదటిసారి మాత్రం కాదు. ఇంతకు ముందు కూడా ఇన్సులిన్‌కు అవసరమైన ప్రొటీన్ లు ఆవుపాలలో ఉన్నాయని తెలిసి అధ్యయనాలు చేశారు. చికాగోలో ఉన్న యూనివర్శిటీ ఆఫ్ ఇల్లినాయిస్ అర్బానా - ఛాంపెయిన్‌లోని జంతు శాస్త్రవేత్త నిపుణుల నేతృత్వంలోని పరిశోధనా బృందాలు పరిశోధనలు చేశాయి. ప్రో-ఇన్సులిన్ కోసం కోడ్ చేసే మానవ ఐచీూ ను 10 ఆవు పిండాల కణ కేంద్రకంలోని నిర్దిష్ట భాగాన్ని చొప్పించారు. అలాగే దాన్ని సాధారణ ఆవుల గర్భాశయంలోకి చొప్పిస్తారు. దీంతో ఆ ఆవుకి జన్యుమార్పిడితో దూడ జన్మిస్తుంది. అయితే ఈ విధంగా ఆవును గర్భవతిని చేసే ప్రయత్నాలు చాలావరకు విఫలమయ్యాయి. దాని తరువాత సావో పాలో విశ్వవిద్యాలయంలోని ఓ జంతువుల పెంపకం సాంకేతిక నిపుణుడు ఇలాంటి ప్రయత్నం చేసి విజయం సాధించారు. హార్మోనల్ ఇండక్షన్ పద్ధతితో ఆవుకు గర్భం తెచ్చి దాని నుండి పాలను ఉత్పత్తి చేయడం సాధ్యమవుతుందని నిరూపించారు. ఆవుపాలలో ప్రొటీన్లు అత్యధికంగా ఉండాలంటే అది గర్భవతి అయి ఉండాలని తెలిపారు.



## వీటిని తింటే క్యాన్సర్ నుంచి బయటపడొచ్చు?

క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా అత్యంత సాధారణమైన జబ్బులో ఒకటిగా నిలిచిపోయింది. ఇది ఈ రోజుల్లో చాలా కామన్ అయిపోయింది. కొన్ని జీవనశైలి మార్పులతో పాటు ముందస్తుగా వ్యాధిని గుర్తించి ఈ ప్రాణాంతక సమస్య నుంచి బయటపడవచ్చు. ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం వల్ల పెద్దప్రేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం భారీగా తగ్గుతుంది. ఫైబర్ తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడటమే కాదు.. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అవిసె గింజల్లో ఫైబర్ ఉంటుంది. ఫైబర్ బూస్ట్ కోసం స్మూతీస్, పెరుగు లేదా కాల్చిన వస్తువులకు అవిసె గింజలను కలిపి తీసుకోండి. ఈ హై-ఫైబర్ ఆహారాలను మీ ఆహారంలో చేర్చడం ద్వారా పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. అయితే, మీ వ్యక్తిగత ఆరోగ్య సమస్యల ఆధారంగా వైద్యుల సలహాలతోనే ఆహారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలకు బదులుగా ధాన్యపు పాస్తా, బ్రెడ్‌ను ఎంచుకోండి. ఆర్టిచోక్‌లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. క్యాన్సర్ నిరోధక లక్షణాల సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఆవిరిలో ఉడికించి, కాల్చిన లేదా సలాడ్‌లలో కలుపుకుని తీసుకోవచ్చు. బాదం, చియా గింజలు, గుమ్మడి గింజలు ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులను కలిగి ఉంటాయి. అదనపు ఫైబర్ బూస్ట్ కోసం సలాడ్లు, పెరుగు లేదా వోట్మీల్ మీద చల్లుకోని తినవచ్చు. ఇంకా అలాగే బ్రోకలీ, బ్రస్సెల్స్ మొలకలు, క్యారెట్లు, బచ్చలికూర, చిలగడదుంపలు వంటి వివిధ రకాల కూరగాయలను మీ ఆహారంలో చేర్చుకోండి. ఆపిల్స్, బెర్రీలు, బేరి, నారింజ, అరటి వంటి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. పూర్తి ఫైబర్ కంటెంట్ పొందడానికి పండ్ల రసాల కన్నా మొత్తం పండ్లను తినండి. గోధుమలు, ఓట్స్, బార్లీ, క్వినోవా, బ్రౌన్ రైస్ వంటి ఆహారాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలకు శుద్ధి చేసిన ధాన్యాల కన్నా తృణధాన్యాలను తీసుకోవడం మంచిది. బీన్స్, కాయధాన్యాలు, చిక్‌పీస్, బఠానీలు ఫైబర్ అధిక మొత్తంలో లభిస్తాయి. ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు వంటి ఇతర పోషకాలను కూడా కలిగి ఉంటాయి.



## సోంపు గింజల ఆరోగ్య ప్రయోజనాలు

సోంపు గింజల నీళ్లను తాగుతున్నారా? ప్రతిరోజూ ఈ సోంపు గింజల నీళ్లను తీసుకోవడం ద్వారా అనేక అరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ సోంపు గింజలను ఫెన్నెల్ సీడ్స్ వాటర్, ఫెన్నెల్ టీ లేదా ఫెన్నెల్-ఇన్ఫ్యూజ్డ్ వాటర్ అని కూడా పిలుస్తారు. ఈ గింజలలో బయోయాక్టివ్ కాంపౌండ్స్ కారణంగా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మీ ఆహారంలో సోంపు గింజల వాటర్‌ను చేర్చుకోవడం ద్వారా సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించవచ్చు. సోంపు గింజల నీటిని తీసుకోవడం వల్ల కలిగే 8 ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం. 1. జీర్ణ చికిత్స : సోంపు గింజలలో అనెథోల్ వంటి నూనెలను కలిగి ఉంటాయి. జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. జీర్ణక్రియలో సాయపడతాయి. ఉబ్బరం తగ్గడమే కాకుండా మృదువైన ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. తద్వారా మలబద్ధకం నుంచి ఉపశమనం పొందవచ్చు. 2. గ్యాస్, ఉబ్బరం తగ్గిస్తుంది : సోంపు గింజలలో కార్మినేటివ్ లక్షణాలను కలిగి ఉంటాయి. జీర్ణశయాంతర ప్రేగులలోని కండరాలను కదిలించడంలో గ్యాస్, ఉబ్బరాన్ని తగ్గించడంలో సాయపడతాయి. 3. అజీర్ణం, గుండెల్లో మంటకు ఉపశమనం : సోంపు గింజల నీటిలో మంటను తగ్గించే గుణాలు పుష్కలంగా ఉన్నాయి. జీర్ణవ్యవస్థలో కలిగే ఎసిడిటీని తగ్గించడం ద్వారా అజీర్ణం, గుండెల్లో మంటను తగ్గించడంలో సాయపడతాయి. 4. రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది : కొన్ని అధ్యయనాల ప్రకారం.. సోంపు గింజలలోని సమ్మేళనాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి. భోజనం తర్వాత రక్తంలో చక్కెరను తగ్గించడంలో సాయపడతాయని సూచిస్తున్నాయి. మధుమేహం ఉన్న వ్యక్తులకు లేదా డయాబెటిస్ రిస్క్ ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. 5. బరువు తగ్గుతారు : సోంపు గింజల వాటర్ తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. జీవక్రియను పెంచడంలోనూ బరువు తగ్గడంలోనూ సాయపడుతుంది. అదనంగా, మూత్రవిసర్జన సాఫీగా ఉంటుంది. కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. 6. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది : సోంపు గింజలలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. సోంపు గింజల నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వయస్సు-సంబంధిత మచ్చలు తగ్గుతాయి. ఇతర కంటి అనారోగ్య సమస్యల నుంచి రక్షణ పొందవచ్చు. 7. రోగనిరోధక శక్తిని పెంచుతుంది : విటమిన్ సి, ఐరన్ వంటి సోంపు గింజలలో ఉండే విటమిన్లు, ఖనిజాలు ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు తోడ్పడతాయి. సోంపు గింజల నీటిని తీసుకోవడం ద్వారా ఇన్ఫెక్షన్లు, అనారోగ్యాల నుంచి రక్షణ అందిస్తుంది.



http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో – వాస్తవం పక్కా..



# స్థానిక వార్తలు

## కార్యకర్తలను కలిసిన బిబి పాటిల్ సోదరుడు



**వాస్తవ నేస్తం,కోటగిరి:** పోతంగల్ మండలం కల్లూరు గ్రామంలోని బీజేపీ ముఖ్య కార్యకర్తలను సమావేశంలో జహీరాబాద్ నియోజకవర్గం బీజేపీ పార్టీ అభ్యర్థి బిబి పాటిల్ సోదరుడు ఎంబి పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి బిబి పాటిల్ ను అఖండ మెజార్టీతొ గెలిపించి నరేంద్ర మోదీ కి బహుమతిగా పంపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రకాష్ పటేల్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాజు పటేల్,మండల ప్రధాన కార్యదర్శి మక్కయ్య, బూత్ అధ్యక్షులు కిరణ్, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## పాస్టర్ ఫిలోషిఫ్ నూతన కమిటీ ఎన్నిక



**వాస్తవ నేస్తం,బోనకల్:** మండలంలోని పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకోవడం జరిగింది. స్థానిక వృద్ధాశ్రమంలో పెద్దలు రాజా రత్నం,ఎర్త్ పాల్, మహిళా అధ్యక్షురాలు జీవమ్మ, మధిర నియోజకవర్గ సెక్రెటరీ కే డేవిడ్ రాజు ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా జి ప్రవీణ్ (ముష్టికుంట్ల), అధ్యక్షులుగా ఎస్ ఏసు రత్నం (తూటి కుంట్ల), ఉపాధ్యక్షులుగా పి శ్యాము (రాయనపేట), కార్యదర్శిగా వి భరత్ (ముష్టికుంట్ల), ట్రెబరర్ బి అబ్రహం (రావినూతల) లను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి మండల దైవజ్ఞులు, సంఘ కాపరులు పౌలు, డేవిడ్, రత్నబాబు, బాబురావు, అబ్రహం, జోసఫ్, సామేలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రానికి బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవినేని రఘునందన రావు రాక



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** జిన్నారం మండల బీజేపీ నాయకులకు కార్యకర్తలకు అందరికీ నమస్కారం నేడు అనగా శుక్రవారం జిన్నారం మండల కేంద్రంలోని మధ్యాహ్నం కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా మెదక్ బీజేపీ పార్లమెంట్ అధ్యక్షుడు మాధవనేని రఘునందన్ రావు రానున్నట్లు, కాబట్టి కార్యకర్తలు అందరూ మండల నాయకులు జిల్లా నాయకులు ఈ సమావేశానికి విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## ఎయిర్ పోర్ట్ రేంజ్‌లో రైల్వేస్టేషన్

**హైదరాబాద్ :** ఆసియాలోనే రెండో అతిపెద్ద రైల్వే నెట్ వర్క్ కలిగిన మనదేశంలో నిత్యం వేలాది మంది ప్రయాణిస్తుంటారు. ఛార్జీలు తక్కువగా ఉండడం.. సమయం ఆదా అవడంతో రైలు ప్రయాణానికే మొగ్గు చూపిస్తుంటారు. ఇక పండగల సీజన్లలో ప్రతి ట్రైన్ కిక్కిరిసిపోతుంటుంది. రైల్వే స్టేషన్లన్ని రద్దీగా మారుతుంటాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రైల్వే శాఖ చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగానే రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్ అందించింది. త్వరలో హైదరాబాద్ లో కొత్త రైల్వే స్టేషన్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే నగరంలో ప్రధాన స్టేషన్లైన సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లు ఉండగా మరో కొత్త రైల్వే స్టేషన్ ను నిర్మించనున్నారు.జిల్లాల నుంచి హైదరాబాద్ కు వచ్చే ప్రయాణికుల ఇబ్బందులను తొలగించి, హైదరాబాద్ లోని మూడు ప్రధాన రైల్వే స్టేషన్లపై ప్రయాణికుల భారం తగ్గించేందుకు కొత్త రైల్వే స్టేషన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది రైల్వే శాఖ. నగర శివారులోని చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను నిర్మిస్తున్నారు రైల్వే అధికారులు. ఆధునిక వసతులతో ఎయిర్ పోర్టును తలదన్నేల చర్లపల్లి రైల్వే స్టేషన్ ను అప్ గ్రేడ్ చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రైల్వే డిపార్ట్ మెంట్ రెడీ అవుతోంది.అప్ గ్రేడ్ చేస్తున్న చర్లపల్లి స్టేషన్ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈ స్టేషన్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే రైలు ప్రయాణికులకు మరింత సౌకర్యంగా ఉండనుంది. ట్రైన్ల ఆలస్యానికి చెక్ పెట్టడంతో పాటు.. జిల్లాల నుంచి వచ్చే ప్రయాణికులు మెయిన్ సిటీలోకి రాకుండానే చర్లపల్లి స్టేషన్ నుంచే ట్రైన్ ఎక్కే సౌకర్యం కలుగుతుందని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.కాగా చర్లపల్లి రైల్వే స్టేషన్లో ఇప్పటికే మూడు జతల ట్రైన్లను నిలుపుతున్నారు. ఈ స్టేషన్లో మరికొన్ని రైళ్లను ఆపడమే కాకుండా ఇక్కడి నుంచే రైళ్లు బయలుదేరేలా రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. సనత్‌నగర్ ? మౌలాలి మధ్య రెండో లైను అందుబాటులోకి రావడంతో నగరం మీదుగా వెళ్తున్న ట్రైన్లను బైపాస్ చేయడానికి ఈ స్టేషన్‌తో వీలు కలుగనున్నది. కాగా ఈ స్టేషన్లో ఇదివరకు రెండు ప్లాట్‌ఫామ్‌లు, మూడు రైల్వే లైన్లుగా ఉండగా.. ఇప్పుడు 9 ప్లాట్‌ఫామ్‌లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే 24 బోగీలు పట్టేలా 5 ప్లాట్‌ఫామ్‌లు అందుబాటులోకి రాగా.. మరో 4 ఎత్తయిన ప్లాట్‌ఫామ్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణ దశలో ఉన్నాయి. ప్రయాణికులకు మెరుగైన వసతుల కల్పనే లక్ష్యంగా రూ.430 కోట్ల అంచనా వ్యయంతో చర్లపల్లి టెర్మినల్ నిర్మిస్తున్నారు అధికారులు.

## కంటోన్మెంట్ ఎన్నికల్లో పోటీ తప్పదా

**హైదరాబాద్ :** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానానికి ఉపఎన్నిక కూడా జరగనుంది. ఎమ్మెల్యే లాస్య నందిత ప్రమాదంలో చనిపోవడంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమయింది. లోక్ సభతో పాటే ఉపఎన్నిక జరగనుంది. అయితే .. ఏకగ్రీవానికి సహకరించాలని లాస్య నందిత కుటుంబం కోరుతోంది. కానీ రాజకీయ పార్టీలన్నీ పోటీ చేయడానికే సిద్ధమవుతున్నాయి.

# ముగ్గురు గులాబీల మధ్యే పోటీ




**హైదరాబాద్ :** చేవెళ్ల రాజకీయాలు ఈసారి ఆసక్తికరంగా మారాయి. అక్కడ పోటీ చేయబోతున్న కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు గతంలో బీఆర్ఎస్ నుంచి గెలిచినవారే. ఈసారి ఆ ఇద్దరు అభ్యర్థులనే ప్రత్యర్థులుగా ఎదుర్కోబోతుంది బీఆర్ఎస్. కాంగ్రెస్, బీజేపీ రెడ్లకు టికెట్లు ఇస్తే.. బీఆర్ఎస్ బీసీని బరిలోకి దించుతోంది.2014, 19 లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం నుంచి రెండుసార్లు బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. 2014లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్‌పై గెలుపొందారు. 2019లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన రంజిత్ రెడ్డి.. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డిపై విజయం సాధించారు. మారిన రాజకీయ పరిణామాలతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి బీజేపీలోకి వెళ్లగా, రంజిత్ రెడ్డి లేటెస్ట్‌గా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పుడు ఇద్దరు నేతలు కూడా ఆయా పార్టీల నుంచి అభ్యర్థులుగా రంగంలోకి దిగనున్నారు.ప్రస్తుతం జాతీయ పార్టీల నుంచి పోటీ చేస్తున్న మాజీ బీఆర్ఎస్ నేతలను ఎదుర్కొనేందుకు గులాబీ పార్టీ మూడోసారి కొత్త అభ్యర్థిని ఎంపిక చేసింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రాజకీయంగా గుర్తింపు ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ను అభ్యర్థిగా ఖరారు చేసింది. బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ బీఆర్ఎస్ నేతలను ఎదుర్కొనేందుకు అనుగుణంగా వ్యూహాలను సిద్ధం చేసే పనిలో పడ్డారు.జిల్లాకు చెందిన సీనియర్ నేత మాజీమంత్రి సబిత ఇంద్రారెడ్డి నివాసంలో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. గతంలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఆ ఇద్దరు నేతలను ఎదుర్కొనేందుకు వ్యూహ రచన రెడీ చేశారు. ప్రత్యర్థులుగా ఉన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రంజిత్‌రెడ్డిని ఓడించి.. చేవెళ్ల ఎంపీ నియోజకవర్గంలో పార్టీకి ఉన్న పట్టును కొనసాగించాలని భావిస్తున్నారు బీఆర్ఎస్ నేతలు.చేవెళ్ల ఎంపీ నియోజకవర్గ పరిధిలోని.. శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, మహేశ్వరం, చేవెళ్ల అసెంబ్లీ సెగ్మెంట్లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. గ్రామీణ ప్రాంతంలోని వికారాబాద్, తాండూర్, పరిగి నియోజకవర్గాల్లో హస్తం పార్టీ ఎమ్మెల్యేలు గెలుపొందారు. మెజారిటీ ఓటర్లు పట్టణ ప్రాంతంలోనే ఉండటంతో కచ్చితంగా తమకు కలసి వస్తుందని బీఆర్ఎస్ అంచనా వేస్తోంది.గతంలో బీఆర్ఎస్ అభ్యర్థులుగా పోటీ చేసిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుంచి పోటీ చేస్తుండటం బీఆర్ఎస్ కు కాస్త ఇబ్బందికరంగా మారింది. కొంత క్యాడర్, లీడర్లు ఆ నేతలతో వెళ్లిపోయారు. ఇప్పుడున్న సొంత పార్టీ నేతలు సంపూర్ణంగా సహకరిస్తే తప్ప గెలుపు అంత ఈజీ కాదన్న అనుమానాలు కూడా బీఆర్ఎస్ నేతల్లో వ్యక్తం అవుతున్నాయి.

# ప్రణీత్ రావుకు బిగిస్తున్న ఉచ్చు





**హైదరాబాద్ :** గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నాయకుల ఫోన్ కాల్స్ విన్నారని.. ఇందుకోసం ప్రత్యేకంగా వార్ రూమ్స్ ఏర్పాటు చేశారని.. ఆరోపణలు ఎదుర్కొంటూ.. పోలీసుల విచారణలో ఉన్న మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు కేసులో ప్రతిరోజు కొత్త విషయం తెలుస్తోంది. ప్రతిపక్ష నాయకుల ఫోన్ కాల్స్ వినడంలో ఆయన అధునాతన సాఫ్ట్ వేర్ ఉపయోగించారని.. దీనికి అప్పటి ప్రభుత్వ పెద్దలు సహకరించారని.. ముఖ్యంగా ఇంటలిజెన్స్ లో పనిచేసే ఒక కీలక అధికారి ప్రణీత్ రావుకు అండదండలు అందించారని ప్రచారం జరుగుతోంది. పోలీసుల విచారణలో అనేక కీలక నిజాలు వెలుగుచూస్తున్నాయి.ఎస్ఐబీలోని లాగిన్ రూమ్, స్పెషల్ ఆపరేషన్ బృందంలో ఫోన్ ట్యాపింగ్ పరికరాలను, కంప్యూటర్ హార్డ్ డిస్క్ లను ప్రణీత్ రావు ధ్వంసం చేశారు. వాటిని వికారాబాద్ అడవుల్లో పడేశారు. అయితే ఆ పరికరాల కోసం ప్రస్తుతం ఒక ప్రత్యేక పోలీస్ బృందం గాలింపు చేస్తోంది. ఆ హార్డ్ డిస్క్ లలోనే ప్రణీత్ రావు ట్యాపింగ్ చేసిన ప్రతిపక్ష నాయకులు, స్థిరాస్తి వ్యాపారులు, ఇతర ప్రముఖుల సమాచారం ఉందని తెలుస్తోంది. వాటిని ధ్వంసం చేయడం ద్వారా ఆధారాలు దొరకకుండా చేసేందుకు ప్రణీత్ రావు ప్రయత్నించాడని దర్యాప్తు అధికారులు చెబుతున్నారు.ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుక గత ప్రభుత్వంలో ఓ సీనియర్ నాయకుడు చక్రం తిప్పాడని,ప్రణీత్ రావుకు అతడు అన్ని రకాలుగా అండదండలు అందించాడని ప్రచారం జరుగుతోంది. విచారణలో ఆ సీనియర్ నాయకుడి పాత్రను ప్రణీత్ రావు బయట పెట్టాడని తెలుస్తోంది. మీడియా ద్వారా ఈ విషయం బయటికి పొక్కడంతో సదరు నాయకుడు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి తనకు, ప్రణీత్ రావుకు ఎటువంటి సంబంధం లేదని చెప్పాడు. అయితే ప్రణీత్ రావు సిరిసిల్ల, వరంగల్, హైదరాబాదులోని ఓ మీడియా సంస్థ యజమాని ఇంట్లో సర్వర్లు ఏర్పాటు చేసి.. వాటి ద్వారా ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్టు తెలుస్తోంది. అంతేకాదు తాను ఎవరి ఫోన్లను ట్యాపింగ్ చేశాడో ఒక డైరీలో ప్రణీత్ రావు రాసుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఆ డైరీలో కొన్ని వందల సంఖ్యల్లో ఫోన్ నెంబర్లు ఉన్నాయని.. వాటన్నింటినీ ప్రణీత్ రావు ట్యాపింగ్ చేశాడని అధికారులు భావిస్తున్నారు. ఆ నెంబర్లలో అప్పటి అధికారపక్షం టార్గెట్ చేసిన ప్రతిపక్షాల నాయకులు, స్థిరాస్తి వ్యాపారులు, ఇతర ప్రముఖులవి ఉన్నవి. అందులో కొందరు సినిమా రంగానికి చెందిన వారు కూడా ఉన్నారు. ఇది మాత్రమే కాకుండా ఆ మీడియా యజమాని కోరిక మేరకు ప్రణీత్ రావు మరికొందరు నెంబర్లు కూడా ట్యాపింగ్ చేసినట్టు తెలుస్తోంది.అయితే ఈ వ్యవహారాన్ని ప్రణీత్ రావు గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని నెలలకే ప్రారంభించినట్టు సమాచారం. ఇంటెలిజెన్స్ లో కీలక అధికారితో పాటు మరికొంతమంది ఇన్ స్పెక్టర్లు ప్రణీత్ కు సహకరించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే వారిని పోలీసులు ప్రస్తుతం అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కోసం విదేశాల నుంచి ప్రత్యేకంగా సాఫ్ట్ వేర్ తీసుకొచ్చి వాడినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే విదేశాల నుంచి దానిని తెప్పించింది ఎవరనే విషయాన్ని ప్రణీత్ రావు పోలీసుల ఎదుట పేర్కొన్నట్టు సమాచారం. అయితే అది పెగాసస్ సాఫ్ట్ వేరా? అంతకు మించిన ఆధునికమైనదా? అనేదానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఇవన్నీ వివరాలు చెప్పిన తర్వాత.. హార్డ్ డిస్కులు ధ్వంసం చేశానని ఒప్పుకున్న తర్వాత.. తన అరెస్టు అక్రమమని ప్రణీత్ రావు కోర్టులో తన న్యాయవాదుల ద్వారా ఫిర్యాదు చేయడం కొసమెరుపు.

# కేసీఆర్ అరెస్ట్... తప్పదా

### వేణుస్వామి జోస్యం





**హైదరాబాద్ :** వివాదాస్పద జ్యోతిష్యుడు వేణుస్వామి. సినీ, రాజకీయ ప్రముఖుల జాతకాలు చెబుతూ సెలబ్రిటీ జ్యోతిష్యుడు అయ్యాడు. ఆయన చెప్పిన వాటిలో జరిగినవి వేళ్లమీద లెక్కి పెట్టేవే. గతంలో ఆయన కల్వకుంట్ల కవిత జాతకం గురించి చెప్పారు. ఆమె జాతకంలో కారాగార యోగం ఉందని చెప్పారు. ఆయన చెప్పినట్లే ఢిల్లీ లిక్కర్ కేసులో ఆమె అరెస్ట్ అయ్యారు. కవితను ఈడీ విచారణ చేస్తోంది. ఈ క్రమంలోనే వేణుస్వామి మరో బాంబు పేల్చారు. కేసీఆర్ జాతకం చెప్పారు. ఆయన జాతకంలోను జైలు యోగం ఉందని వెల్లడించారు.వేణుస్వామి సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటారు. టీవీ ఛానెళ్లకన్నా యూట్యూబ్ ఛానెళ్లకు ఎక్కువగా ఇంటర్వ్యూలు ఇస్తారు. తాజాగా ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్ అరెస్ట్ అవుతారని తెలిపారు. దీనికి యాంకర్ క్లీన్ పాలిటిక్స్ చేసిన ఆయన ఎలా అరెస్ట్ అవుతారని ప్రశ్నించారు. దానికి వేణుస్వామి సమాధానం చెబుతూ ఎలా జరుగుతుంది.. ఏం జరుగుతుంది అనేది తాను చెప్పలేనన్నారు. కేసీఆర్ మాత్రం తప్పకుండా జైలుకు వెళ్తారని స్పష్టం చేశారు. కాస్త ఆలస్యంగానైనా కేసీఆర్ జైలు జీవితం గడపక తప్పదన్నారు.ఏపీ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, తెలంగాణ ప్రతిపక్ష నేత చంద్రశేఖర్‌రావుది ఒకే యోగమని తెలిపారు. గతంలో చంద్రబాబు అరెస్ట్ అవుతారని వేణుస్వామి చెప్పారు. ఆయన చెపిపనట్లే.. చంద్రబాబు అరెస్ట్ అయి రాజమండ్రి జైలులో ఉన్నారు. ఇక ఇప్పుడు కేసీఆర్ వంతు వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం దర్యాప్తు జరిపిస్తోంది. దీని ప్రకారమే కేసీఆర్ జైలుకు వెళ్తారేమో అన్న చర్చ జరుగుతోంది.కవిత, చంద్రబాబునాయకుడు విషయంలో వేణుస్వామి చెప్పింది జరుగడంతో కేసీఆర్ విషయంలోనూ జరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన కేసీఆర్, బీఆర్ఎస్ ఎల్పీ నేతగా ఎన్నుకున్నారు. అయితే ఆయన ఇప్పటి వరకు అసెంబ్లీలో అడుగుమాత్రం పెట్టలేదు.



# ఆర్‌సీ17తో రికార్డులు బద్దలే!

## సుకుమార్–రాంచరణ్ హిట్ కాంబో రిపీట్

టాలీవుడ్ ఇండస్ట్రీలో ఉన్న హిట్ కాంబినేషన్స్‌లో ఒకటి సుకుమార్–రాంచరణ్ ఈ ఇద్దరి కాంబోలో వచ్చిన రంగస్థలం బాక్సాఫీస్ వద్ద ఏ రేంజ్‌లో హిట్ కొట్టిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. రాంచరణ్‌ను నటుడిగా మరో స్థాయికి తీసుకెళ్లింది. వినికిడి లోపం ఉన్న వ్యక్తిగా రాంచరణ్ పోషించిన పాత్రకు ప్రేక్షకులు నీరాజనాలు పలికారు. ఈ సూపర్ హిట్ జోడీ మరో సినిమాతో బాక్సాఫీస్‌పై దండయాత్ర చేసేందుకు రెడీ అవుతుందన్న వార్త ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇప్పటికే ఆర్‌సీ 15, ఆర్‌సీ16 సినిమాలతో బిజీగా ఉన్న రాంచరణ్.. తాజాగా ఆర్‌సీ17 కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడన్న వార్త మెగా అభిమానుల్లో ఫుల్ జోష్ నింపుతోంది. సుకుమార్ హోం బ్యానర్ సుకుమార్ రైటింగ్స్‌పై తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన త్వరలోనే అధికారిక ప్రకటన ఉండబోతుందని టాలీవుడ్ సర్కిల్ సమాచారం. రాంచరణ్ పుట్టినరోజైన మార్చి 27న దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఉండబోతుందట. మరి ఈ సారి సుకుమార్–రాంచరణ్ ఎలాంటి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుందని ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు అభిమానులు. ఆర్‌సీ 15గా రాబోతున్న చిత్రానికి గేమ్ ఛేంజర్ టైటిల్‌ను ఫిక్స్ చేశారని తెలిసిందే. శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఈ చిత్రంలో కియారా అద్వానీ ఫీ మేల్ రోల్ లో నటిస్తుం డగా.. అంజలి , ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, సముద్రఖని, నవీన్ చంద్ర, జయరాయ్, సునీల్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నా రు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తు న్నాడు. ఈ చిత్రానికి కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నా రు. ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన డైరెక్షన్‌లో ఆర్‌సీ 16 మూవీ చేస్తుం డగా.. ఘనంగా పూజా కార్యక్రమాలు కూడా నిర్వహిం చారు. ఈ మూవీకి ఆర్ రత్నవేలు సినిమాటో గ్రఫర్‌గా పనిచేయనుండగా.. పాపులర్ కంపో జర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో రాబోతున్నఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్–మైత్రీ మూవీ మేకర్స్– వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కించనున్నాయి.



# విశ్వంభర కోసం చిరంజీవి రిస్కీ ఫీట్..


## మెగాస్టార్ కమిట్‌మెంట్‌కు హాట్సాఫ్ చెప్పాల్సిందే!

ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి భారత చలన చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుని.. సూపర్ స్టార్ డమ్ సంపాదించుకున్నాడు టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి క్లాస్, మాస్, కామెడీ, యాక్షన్ సహా జోనర్ ఏదైనా సరే పాత్రకు ప్రాణం పోసేస్తాడు చిరు. కెరీర్‌లో బ్లాక్ బస్టర్ హిట్స్ ను అభిమానులకు అందించిన మెగాస్టార్ ప్రయోగాలు చేయడంలో ఎప్పుడూ ముందుంటారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.

రాజకీయాలకు గుడ్‌బై చెప్పి రీ ఎంట్రీలోనూ ఏ మాత్రం తగ్గేదేలే అంటున్నాడు. తాజాగా సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న విశ్వంభర (%ఎఱంభ్రఝుఎఝ్రుతీఝ%) నటిస్తున్నాడని తెలిసిందే. బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కాగా ఈ సినిమా కోసం చిరు రిస్కీ ఫీట్ చేశాడన్న వార్త ఇప్పుడు ఫిలింనగర్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. యాక్షన్ సీక్వెన్స్ కోసం చాలా రిస్క్ చేశాడట చిరు. హైదరాబాద్ శివారులోని ఓ చెరువులోకి దిగి ఎలాంటి డూప్ లేకుండా ఈ ఫైట్ చేశాడట. మొత్తానికి ఆరు పదుల వయస్సు దాటినా రిస్కీ స్టంట్స్ చేస్తూ.. కుర్ర హీరోలకు మరోసారి స్ఫూర్తిగా నిలుస్తున్నాడనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి ఆర్‌ఆర్‌ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. విశ్వంభర కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో డిజిటల్ వ్యూస్ రాబడుతోంది. ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది. ఈ చిత్రాన్ని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.


# సరికొత్త రికార్డు సృష్టించిన అల్లు అర్జున్



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సరికొత్త రికార్డు సృష్టించాడు. ప్రముఖ సామజిక మాధ్యమం ఇన్‌స్టాగ్రామ్‌లో 25 మిలియన్ల ఫాలోవర్లను సొంతం చేసుకుని ఈ మార్క్ అందుకున్న తొలి దక్షిణాది హీరోగా నిలిచాడు. ఈ విషయాన్ని స్వయంగా అల్లు అర్జున్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడిస్తూ.. 'నన్ను ఇంతలా ఆదరిస్తున్న ప్రేక్షకులకు ఎప్పటికీ ధన్యవాదాలు' అంటూ రాసుకోచ్చాడు. ఇక అల్లు అర్జున్ తర్వాత తెలుగులో విజయ్ దేవరకొండ (21.3 మిలియన్లు), మూడో స్థానంలో రామ్ చరణ్ (20.8) ఉండగా.. సౌత్‌లో దుల్కర్ సల్మాన్ (14.1 మిలియన్లు), యశ్ (13.5 మిలియన్లు), మహేశ్ బాబు (13.4 మిలియన్లు), ప్రభాస్ (11.7 మిలియన్లు) ఫాలోవర్లను కలిగి ఉన్నారు.

ఇక సినిమాల విషయానికి వస్తే.. అల్లు అర్జున్ ప్రస్తుతం పుష్ప ది రూల్ సినిమాలో నటిస్తున్నాడు. పుష్ప ది రైజ్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈ మూవీలో రష్మిక హీరోయిన్‌గా నటిస్తుండగా.. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాను ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఆగస్టు 15న విడుదల

# కల్కి ఎవరి చేతికి చిక్కబోతున్నాడు



2024తో కలిపి రాబోయే రెండేళ్లలో తాము సొంతం చేసుకున్న ప్యాన్ ఇండియా సినిమాల లిస్టుని అమెజాన్ ప్రైమ్, నెట్ ఫ్లిక్స్ లు ప్రకటించేశాయి. వాటిలో పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, బన్నీ లాంటి స్టార్ హీరోల మూవీసన్నీ కవరైపోయాయి.కానీ ప్రభాస్ కల్కి 2898 ఏడి మాత్రం లేదు. థియేట్రికల్ రిలీజ్ పెట్టుకున్న మే 9 ఎంతో దూరంలో లేదు. ఎన్నికల ప్రకటన వచ్చిన నేపథ్యంలో వాయిదా పడొచ్చనే ప్రచారం జరుగుతోంది కానీ వైజయంతి మూవీస్ నుంచి ఎలాంటి అలికిడి లేదు. పోస్ట్ పోన్ చేస్తేనే మంచిదనే అభిప్రాయం అభిమానుల్లో వ్యక్తమవుతోంది. క్లారిటీకి టైం పడుతుంది.ఈ లెక్కన కల్కి ఓటిటి డీల్ కానట్టే. నిర్మాత ఆశిస్తున్న మొత్తం ఇంకా కోట్ చేయని కారణంగానే ఆలస్యం జరుగుతోందని అంతర్గత వర్గాల సమాచారం. రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ కి హిందీ మినహాయించి అన్ని భాషలకు ప్రైమ్ 105 కోట్లు ఆఫర్ చేసిందనే వార్త ఇప్పటికే తెగ తిరిగేస్తోంది. దేవర పార్ట్ 1కు 80 కోట్లకు పైగా డీల్ జరిగిందని గతంలోనే డిజిటల్ వర్గాల్లో మాట్లాడుతున్నారు. ఒకవేళ ఇవి నిజమైతే కల్కికి కనీస ప్రారంభ ధర 150 కోట్ల నుంచి మొదలవ్వాలని కోరుకోవడం తప్పేం కాదు. పైగా ప్రభాస్ రీచ్ ప్రపంచవ్యాప్తంగా ఎవరినీ అందనంత ఎత్తులో ఉందనే వాస్తవం మర్చిపోకూడదు. సో కల్కి 2898 ఏడి ఇంకా ఎవరి చేతికి చిక్కనట్టే కనిపిస్తోంది. పైకి ప్రైమ్, నెట్ ఫ్లిక్స్ ల మధ్యే పోటీగా కనిపిస్తోంది కానీ హాట్ స్టార్ కూడా రేస్ లోకి వచ్చే అవకాశం లేకపోలేదు.





# ఉదయ్ కిరణ్ బయోపిక్ తీయనున్న రామ్‌గోపాల్ వర్మ?

సంచలన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ సినిమాల గురించి పత్యేక పరిచయం అవసరం లేదు. ఆయన ఏం చేసినా వివాదమే. సినిమాల కోసం ఆయన ఎంచుకునే కథలు కూడా అలాగే ఉంటాయి. ఎవరు టచ్ చేయని పాయింట్స్ ను టచ్ చేస్తూ వైరల్ అవడం ఆయనకు అలవాటే. అయితే మరోసారి అలాంటి సినిమాతోనే ప్రేక్షకుల ముందుకు వర్మ రానున్నట్లు తెలుస్తుంది. దివంగత టాలీవుడ్ నటుడు ఉదయ్ కిరణ్ బయోపిక్‌ను రామ్‌గోపాల్ వర్మ తెరకెక్కించునున్నట్లు వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే దీనికి సంబంధించి గ్రౌండ్ వర్క్ కూడా వర్మ టీమ్ మొదలుపెట్టినట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. తనకంటూ ఎటువంటి సినీ బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి అతి తక్కువ సమయంలోనే తన నటనతో మంచి ఫేమ్ సంపాదించుకున్నాడు హీరో ఉదయ్ కిరణ్. అయితే ఆ తర్వాత వరుస ఫ్లాప్‌లు ఎదురవ్వడం.. ఆర్థిక ఇబ్బందుల వలన 2014 జనవరి 05న ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com